ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

పెద్దపల్లి

16

సోమవారం 1 జనవరి 2018

ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.4 । కనిష్ఠం 12.0



ఫుల్ జోష్

happy new year 2018

- కోటి ఆశలతో 2018కి స్వాగతం
- కిటకిటలాడిన మద్యం షాపులు... బేకరీలు



పెద్దపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న చిన్నారులు



కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి... పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ యువత సందడి చేశారు... కేక్‌లు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు... మద్యం షాపులు కిటకిటలాడాయి...

జిల్లా ఇన్‌ చార్జి కలెక్టర్‌గా కర్ణన్

- మంచిర్యాల కలెక్టర్‌కు అదనపు బాధ్యతలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)



వివరాలు 12లో

స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని సాధిద్దాం..

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రామగుండానికి పది లోపు ర్యాంకు సాధించేలా కృషి
- మహిళలు తలుచుకుంటే నగరంలో స్వచ్ఛత
- రామగుండం బ్రాండ్ అంబాసిడర్, యాంకర్ కత్తి కార్తీక

-కోల్‌సిటీ

3లో



మాట్లాడుతున్న బ్రాండ్ అంబాసిడర్ యాంకర్ కత్తి కార్తీక

సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు జగిత్యాల విద్యార్థి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31 : జనవరి 3 నుంచి 12 వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు జగిత్యా ల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నాగరాజు ఎంపికయ్యాడు. నాగరాజును ప్రిన్సిపాల్ కిషన్, అశోక్, రవి కుమార్ తదితరులు అభినందించారు.



నాగరాజు

ఆపద్బాంధవులు...

▸ రక్తదానంతో పలువురిని ఆదుకుంటున్న యువకులు



ఉచిత రక్త నమూన సేకరణ శిబిరం నిర్వహిస్తున్న ఛత్రపతి శివాజీ యువసేన

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామంటూ ముందుకు వస్తున్నారు కొంత మంది యువకులు.. అనారోగ్య పరిస్థితుల్లో, ప్రమాదాలు జరిగినపుడు ఎవరికైనా రక్తం అవసరం పడినపుడు తక్షణ స్పందించి రక్తదానం చేస్తున్నారు.. గ్రామాల్లో ఉచిత రక్త నమూనా శిబిరాలు నిర్వహించి సమాచారాన్ని సేకరిస్తున్నారు.. ఎవరైనా తమను సంప్రదిస్తే సొంత ఖర్చులతో ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు...

కమాన్‌పూర్: పరోపకారం మిధం శరీరం అన్న సూక్తితో నడుస్తోంది ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్. చావు బతుకుల్లో ఉన్నవారికి ఉచితంగా రక్తదానం చేస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు సభ్యులు. రోగి ఎక్కడున్నా తమ సొంత ఖర్చులతో ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేస్తూ వారి ప్రాణాలను నిలపెడుతున్నారు. రక్తం అవసరమున్న వారు ఫోన్ చేయాల్సిందిగా అధ్యక్షుడి నంబర్ వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. కమాన్X పూర్ మండల కేంద్రంలోని గన్నెవరం రవి అధ్యక్షునిగా ఛత్రపతి శివాజీ యువసేన పేరుతో అసోసియేషన్‌ను స్థాపించారు. ఊరికి ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు రక్తదానంపై ప్రచారం నిర్వహిస్తున్నారు. సుమారు 40 మందిగల ఈ యూత్‌లో అన్ని రక్తం గ్రూప్‌లకు సంబంధించిన సభ్యులు సిద్ధంగా ఉంటారని అధ్యక్షుడు రవి ఆంధ్రజ్యోతికి తెలిపారు. రక్తం కావాల్సినవారు సెల్ నంబర్ 9949274278 లో సంప్రదించాలని కోరుతున్నారు. ఉచిత రక్త నమూనా శిబిరాన్ని ఏర్పాటుచేసి రక్త నమూనా వారి సెల్ నంబర్లను నోట్ చేసుకొంటున్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులు రక్తం అవసరమని ఫోన్‌చేస్తే వారి వద్దనున్న వివరాల ద్వారా ఆపదలో ఉన్న వారి వద్దకు వెళ్లి రక్తదానం చేస్తున్నారు.

● స్వామి వివేకానంద స్ఫూర్తితో..

తంగళ్లపల్లి: స్వామి వివేకానంద స్ఫూర్తితో పేద విద్యార్థులకు చేయుతనందిస్తూ.. అనాథలకు అండగా నిలుస్తోంది నరేన్ ఫౌండేషన్ తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన యువకులు నరేన్ ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవలో ముందుకెళ్తున్నారు. వివేకానందుడి నుంచి ప్రేరణ పొందిన ఐదుగురు మిత్రులు కలిసి నరేన్ ఫౌండేషన్‌ను స్థాపించారు. వారి సామాజిక సేవ కార్యక్రమాలకు ఆకర్షితులైన జిల్లెల్ల గ్రామానికి చెందిన యువకులతోపాటు హైదరాబాద్ చెందిన యువకులు సామాజిక సేవలో భాగస్వాములయ్యారు. వీరు ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి వచ్చిందే తడువుగా స్పందిస్తూ బాధితులను ఆదుకుంటున్నారు.



నరేన్ ఫౌండేషన్ సభ్యులు(ఫైల్)

● బ్లడ్ డోనేషన్.. ఆర్థిక సాయం..

అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్న ఎంతో మందికి రక్తం దానం చేసి ప్రాణాలు నిలిపారు నరేన్ ఫౌండేషన్ సభ్యులు.. ఫేస్‌బుక్‌లో పోస్టుకు స్పందించి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం కు చెందిన బాధితునికి అర్థిక సాయాన్ని అందించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కరుణకర్, అనారోగ్యంతో మృతి చెందిన బాల నారాయణ, బోయ శ్రీనివాస్ కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందించి ఔదర్యాన్ని చాటు కున్నారు. హైదరాబాద్‌లో చలికి వణుకుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న మానసిక పరిస్థితి బాగలేని వారికి వృద్ధులకు దుప్పట్లను అందించి మానవత్వాన్ని చాటుకుంటున్నారు.



స్టైలిష్ బెల్ట్స్

▸ కుర్ర కారు.. బెల్ట్ జోరు ▸ కొత్తరకం బెల్ట్‌లపై మక్కువ

మెట్‌పల్లి,డిసెంబరు 31 : 'నీ కొత్త బెల్ట్ అదిరింది గురూ..!' 'అరే మామ, నీ బకెల్ సూపర్...! 'తమ్ముడు నీ మ్యూజిక్ బెల్ట్ కేక..!' చూడగానే ఆహా అనిపించాలి... ఆకట్టుకోవాలి. తన స్టయిల్ ఒక్కటే కాదు. ఆకట్టుకునే విధంగా డ్రెస్సింగ్, హెయిర్ స్టయిల్, కళ్లద్దాలు, వాచీలు, అదే తరహాలో బెల్ట్‌లు, బకెల్స్ ఉండాలనుకుంటోంది నేటి తరం. గతంలో డ్రెస్సింగ్‌పై మాత్రమే మక్కువచూపి సాదాసీదాగా బెల్ట్‌లను వాడే వారు. ప్రస్తుతం ట్రెండ్ మారింది. స్టయిల్‌గా ఉండడానికి యువత ఆసక్తి కనబరుస్తున్నారు. కొత్త వైరైటీ బెల్ట్‌ల వినియోగంపై కుర్రకారు కన్నేసింది. డ్రెస్సింగ్ మాత్రమే కాకుండా బెల్ట్‌లను పలు రకాలుగా వినియోగిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా మార్కెట్లో వివిధ రకాల బెల్ట్‌లు అందుబాటులోకి వచ్చాయి. వైరైటీ ఫీచర్స్ గల బెల్ట్‌లు మార్కెట్‌లో హంగామా చేస్తున్నాయి. మ్యూజిక్ బెల్ట్‌లు, కెమెరా బెల్ట్‌లు ఇలా పలు రకాల బెల్ట్‌లు మార్కెట్‌లో యువతను ఆకర్శిస్తున్నాయి. కుర్రకారు సైతం ఇలాంటి బెల్ట్‌లను కొనుగోలు చేయడంపై ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. యువతను కట్టిపడేస్తున్న బెల్ట్‌లపై 'ఆంధ్రజ్యోతి' కథనం..

మెట్‌పల్లి:ఆకట్టుకునే విధంగా డ్రెస్సింగ్, హెయిర్ స్టయిల్, కళ్లద్దాలు, వాచీలు, అదే తరహాలో బెల్ట్‌లు కూడా ఉండాలనుకుంటోంది యువతరం. దుస్తులు మాత్రమే కాకుండా బెల్ట్‌లను పలు రకాలుగా వినియోగిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా మార్కెట్లో వివిధ రకాల బెల్ట్‌లు అందుబాటులోకి వచ్చాయి. వైరైటీ ఫీచర్స్ గల బెల్ట్‌లు మార్కెట్‌లో హంగామా చేస్తున్నాయి. మ్యూజిక్ బెల్ట్‌లు, కెమెరా బెల్ట్‌లు ఇలా పలు రకాల బెల్ట్‌లు మార్కెట్‌లో యువతను ఆకర్శిస్తున్నాయి. సుమారు రూ. 200 నుంచి రూ. 2,000 వరకు వివిధ ధరల్లో బెల్ట్‌లు మార్కెట్‌లో లభిస్తున్నాయి.

బెల్ట్‌లోనే మ్యూజిక్ ప్లేయర్ :

బెల్ట్‌లోనే మ్యూజిక్ ప్లేయర్ ఉండే సౌకర్యం వచ్చేసింది. ఎంపీ3 ఉన్న బకెల్ నుంచే నచ్చిన పాట వినవచ్చు. ఇది కాకుండా ట్యూన్ బెల్ట్ పేరుతో వచ్చే బెల్టుల్లో పలు రకాల బకెల్స్ వస్తున్నాయి. ఇవి బకెల్‌గా ఉపయోగపడడంతో పాటు ఐపాడ్ మాదిరిగా నిరంతరం సంగీతం అందిస్తాయి. పార్కులకు, పార్టీలకు వెళ్తే అందరి దృష్టి ఆకర్శించేలా పలు రకాల బెల్ట్‌లు మార్కెట్‌లో లభిస్తున్నాయి.

ఎల్ఈడీ బెల్ట్‌లు :

పార్టీలు, పార్కులు, పబ్లిక్ ప్లేస్‌లలో ఇతరుల దృష్టిని ఆకర్శించేలా ఎల్ఈడీ బెల్ట్‌లు వచ్చాయి. ఎల్ఈడీ స్క్రీన్‌లు గల బకెల్స్, ఎల్ఈడీ ఫ్లాష్ లైట్లతో వెలుగులు విరజిమ్మే బెల్ట్‌లు, బకెల్స్ వచ్చేశాయి. ప్రయాణాల్లో రక్షణ కోసం బకెల్‌లోనే చిన్న సైజ్ కత్తి ఉండే విధంగా బెల్ట్‌లు మార్కెట్‌లో లభిస్తున్నాయి.

బెల్ట్‌ల్లోనే సీక్రెట్ కెమెరాలు :

మూడో కంటికి కనిపించకుండా సీక్రెట్ కెమెరాలు అమర్చిన బెల్ట్‌లు సైతం వచ్చేస్తున్నాయి. బెల్ట్‌లకు గల బకెల్‌లో రహస్య కెమెరాలను అమర్చుతున్నారు. ఎవరికి అను మానం రాకుండా వీడియో తీసేసే అవకాశాలున్న బెల్ట్ బకెల్ మార్కెట్‌లోకి వచ్చేసింది. డబ్బులు దాచుకోవడానికి అవసరమైన జిప్‌ను కలిగి ఉన్న బెల్ట్‌లు సైతం కుర్రకారు ను ఆకట్టుకుంటున్నాయి. కుర్రకారు ధరించే డ్రెస్సులకు అదనపు ఆకర్శణ అవుతున్నాయి.



వివిధ రకాల బెల్టులు



యువతను ఆకర్శించేలా...



● గుడ్ల ప్రతాప్, రెడిమేడ్ షాప్ నిర్వాహకుడు, మెట్‌పల్లి

యువతను ఆకర్షించేలా బెల్టులను తెప్పిస్తున్నాము. ప్రధానంగా హైదరాబాద్, ముంబాయి వంటి మహా నగరాల నుంచి వెరైటీ డిజైన్లలో బెల్టులు ఉండే విధంగా చూస్తున్నాము. గిరాకీ కూడా బాగానే ఉంటోంది.

కొత్త రకాలు లభిస్తున్నాయి..

● దొంతుల విశాల్, యువకుడు, మెట్‌పల్లి



మార్కెట్‌లో కొత్త రకాల బెల్టులు, బకెల్స్‌లు లభిస్తున్నాయి. యువకులు వినూత్న తరహా బెల్టులను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరు స్తున్నారు. మార్కెట్‌లోని దుకాణాలతో పాటు ఆన్‌లైన్ షాపింగ్‌లోనూ కొనుగోలు చేస్తున్నాము.

బాబోయ్ చలి.. పడిపోయిన ఉష్ణోగ్రతలు

▸▸ అత్యల్పంగా 9.9 డిగ్రీలు నమోదు


పారిశ్రామిక ప్రాంతాన్ని కప్పేసిన పొగమంచు

కళ్యాణ్‌నగర్, డిసెంబరు 31: రాముగుండం పారిశ్రామిక ప్రాంతంలో చలి పంజా విసురుతోంది. గత వారం రోజులుగా చలి తీవ్రతతో ఈ ప్రజలు వణుకుతున్నారు. వాతావరణంలో ఒకేసారి మార్పులు చోటు చేసుకున్నాయి. ఆదివారం తెల్లవారు జామున 12.0 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఈ నెల 27 నుంచి ఒక్క సారిగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. అంతకు ముందు 13.5డిగ్రీలు ఉన్న రాత్రి ఉష్ణోగ్రతలు 27వ తేదిన 10.4డిగీలకు పడిపోయింది. 28న 10.0, 29న 9.9, 30న 121.4 డిగ్రీలు నమోదయ్యింది. దీనితో పాటు ఉదయం పొగమంచుతో వాహనాలు నడిపేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి దెబ్బకు రాత్రి 7 గంటలు దాటితే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. గత నాలుగైదు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. చలిలో ఉదయం షిఫ్టుకు, రాత్రి షిఫ్టుకు వెళ్లే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల నుంచి కూరగాయలు, పండ్లు, పాలు విక్రయించడానికి చిరు వ్యాపారులు, కూలీలు పారిశ్రామిక ప్రాంతానికి రావాలంటే జంకుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు అత్యల్ప ఉషోగ్రత ఈ నెల 29న 9.9డిగ్రీలుగా నమోదయ్యింది. పొగమంచుతో వాహనాల హెడ్‌లైట్లు వేసుకొని నడపవల్సి వస్తుంది. చలి తీవ్రత పెరగడంతో వైరల్ జ్వరాలు పెరిగాయి. దీంతో 'ఖని'లో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

కాలువ నీటి విడుదలలో సాంకేతిక సమస్యలు

▸▸ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్, డిసెంబర్ 31: ఎస్సారెస్పీ కాలువ నీటి విడుదల షెడ్యూల్ ప్రకారం జరిగినా, సాంకేతికంగా తలెత్తిన సమస్యల వల్ల పూర్తిస్థాయిలో నీరు చివరి ప్రాంతాలకు రాలేదని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రేగడిమద్దికుంట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కాలువ నీరు రావడం లేదని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువ నీటి విడుదల కోసం తాము బహుతిప్పలు పడ్డామని, ప్రాజెక్టులో నీటి నిల్వలు లేకపోవడంతో సీఎంను కలిసి నీళ్లవ్వాలని ఒత్తిడి తెచ్చామని, ఫలితంగా సింగూరు నుంచి 15 టీఎంసీల నీటిని నిజాంసాగర్ నుంచి ఎస్సారెస్పీకి తరలించారన్నారు. కాలువల మధ్యలో రెండు హైడల్ విద్యుత్ ప్రాజెక్టులున్నాయని, అందులో ఒక టర్బయిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో నీరు సరఫరా ఆగిపోయిందన్నారు. డిసెంబర్ 25న విడుదల చేసిన మరుసటి రోజే ఈ సమస్య రావడంతో చివరి భూములకు నీరందలేదని, పైన 5 వేల క్యూసెక్కులు విడుదల చేస్తే, అవి సగానికి తగ్గిందని, రేవెళ్ల వద్దకు వచ్చే సరికి 2,300 క్యూసెక్కులు వున్నాయని, అందులో డీ-86, డీ-83 కాలువలకు 1,700 క్యూసెక్కులు విడుదల చేశారని, డీ-86 కాలువకు అధికంగా


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నీరివ్వడంతో నిండుగా వచ్చిందని, ఇంతలో కింద వైపు కరీంనగర్ ప్రాంతానికి ఈ నీటిలో 400 నుంచి 500 క్యూసెక్కుల నీరు మళ్లించారని, పెద్దపల్లి ప్రాంతానికి 700 క్యూసెక్కులకు తగ్గిపోయిందని వివరించారు. వెంటనే సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో కరీంనగర్ వైపు నీటి మళ్లింపు నిలిపివేశారన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిని నాలుగు రోజులు వరుసగా డీ-86, మరో నాలుగు రోజులు డీ-83కి పూర్తిస్థాయిలో నీటిని అందించే చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజకొమురయ్య, ఎంపీటీసీ తిరుపతి, సింగ్రిాల్‌విండో చైర్మన్ నోముల రాజేశ్వర్‌రెడ్డి, శ్రీగిరి శ్రీను, నోముల రాజిరెడ్డి, గట్టు శ్రీనివాస్, నల్లగొండ స్వామి, అన్నెడి మహిపాల్‌రెడ్డి, బాలాజీరావు, మైలారం నారాయణ, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత కలలుగన్న స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని సాధిద్దాం

▸▸ రామగుండం బ్రాండ్ అంబాసిడర్, యాంకర్ కత్తి కార్తీక



మాట్లాడుతున్న రామగుండం బ్రాండ్ అంబాసిడర్ గుమ్మడి ఉజ్వల

కోల్‌సిటీ, డిసెంబరు 31: జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి 2019 అక్టోబర్ 2న జరుపుకోనున్నామని, అప్పటి లోగా ఆయన కలలుగన్న స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని సాధిద్దామని ప్రముఖ యాంకర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రాండ్ అంబాసిడర్ కత్తి కార్తీక పిలుపునిచ్చారు. ఆదివారం కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సుకు హాజరైన ఆమె ప్రసంగించారు. మహిళలతోనే స్వచ్ఛ భారత‌X సాధ్యమని, వారు అవగాహన కలిగి ఉంటే కుటుంబాన్ని, వీధులను స్వచ్ఛత చేయగలుగుతారన్నారు. రామగుండంలో స్వచ్ఛ భారత్‌కు సంబంధించి 30వేల చెత్త డబ్బాలను ఇంటింటా పంపిణీ చేశారన్నారు. మనం మన భావి తరాలకు ఆదర్శంగా ఉండాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల భావితరాల కోసమైనా ప్లాస్టిక్‌ను వినియోగించవద్దన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ప్లాస్టిక్ బ్యాగులను ప్రజలే స్వచ్ఛందంగా తిరస్కరించాలని ఆమె కోరారు. రామగుండంలో స్వచ్ఛత సాధించేందుకు శపథం చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా 4,041నగరాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే జరుగుతుందని, గతంలో 191 ర్యాంకు వచ్చిందని, ఈ సారి పదిలోపు ర్యాంకు సాధించేందుకు ప్రయ త్నం చేద్దామని ఆమె కోరారు. ప్రజలను చైతన్య పరిచేందుకు తాను ఏ కార్యక్రమంలోనైనా పాల్గొనేందుకు సిద్ధమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మరో బ్రాండ్ అంబాసిడర్, కళాకారిణి గుమ్మడి ఉజ్వల నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్లు యార్లగడ్డ పోలీస్, మ్యాజిక్ రాజా, అధ్యాపకురాలు ప్రశాంతి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, రావుల రాజేందర్, సోమారపు లావణ్య, ముప్పిడి సత్యప్రసాద్, ఉమాదేవి, రాజుమారి, సింహాచలం మాధవి, జనగామ నర్సయ్య, తోట అనసూర్య, నాయిని భాగ్యలక్ష్మి, పీచర శ్రీనివాస్, బాలసాని స్వప్న, ఐఎంఏ అధ్యక్షుడు అనాల్‌కుమార్ తదితరులు పాలొన్నారు.

కళాకారులకు డప్పుల పంపిణీ

ఎలిగేడు, డిసెంబర్ 31: నిరుపేదల సామాజిక అభివృద్ధికి సహాయంగా ఉంటామని టీటీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తానిపర్తి తిరుపతిరావు అన్నారు. మండలంలోని శివపల్లిలో ఎస్సీ కాలనీలో 16 మందికి డప్పులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కళాకారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీటీఆర్ ఫౌండేషన్ బాధ్యుడు కాసర్ల మధుసూదన్‌రెడ్డి, జిల్లా డప్పుకళాకారుల సంఘం అధ్యక్షుడు పల్లె సుందర్, రాజేశం, భాస్కర్, తిరుమల్‌రావు, మధు, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.


శివపల్లిలో డప్పులు అందిస్తున్న తిరుపతిరావు

క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణ్‌నగర్, డిసెంబర్ 31: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) తెలంగాణ స్టేట్ పెద్దపల్లి జిల్లా శాఖ -2018 క్యాలెండర్‌ను ఆదివారం ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సురేష్, నాగేశ్వర్‌రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆకుల రాజన్న, కార్యదర్శి రఘు, ఆంజనేయులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అలరించిన కామెడీ స్కిట్స్


కామెడీస్కిట్‌ను ప్రదర్శిస్తున్న 'ఖని' కళాకారులు

కోల్‌సిటీటౌన్, డిసెంబర్ 31: త్యాగరాయ గాన సభలో గోదావరిఖనికి చెందిన కళాకారులు కామెడీ స్కిట్స్‌తో పలువురిని కడుపుబ్బా నవ్వించారు. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఈ ప్రాంత కళాకారులు మేజిక్ రాజా, చంద్రపాల్ ప్రదర్శించిన కామెడీ స్కిట్స్ అలరించాయి. ఫ్రెండ్స్ కామెడీక్లబ్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఎంవీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్మైల్ ప్లీజ్ క్లబ్ నిర్వాహకులు మేజిక్ రాజా, చంద్రపాల్ పాల్గొని బ్యాంక్ లోన్, పశువుల కాపరి, రైల్వేగేట్‌మెన్, దగ్గితే తగ్గాలి కామెడీ స్కిట్స్‌తో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు జెన్నీ రాజా, మోహనకృష్ణ, భవాని, కేఎల్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఒక్కటే...

కళ్యాణ్‌నగర్, డిసెంబర్ 31: రామగుండం చాంబర్ ఆఫ్ కామర్స్ ఒక్కటేనని, రెండవ దానికి గుర్తింపు లేదని, దుస్సాహసం చేసే వారికి వ్యాపారులే తగిన బుద్ధి చెప్పాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తూముల అశోక్‌రావు, గోలి రమణారెడ్డి, శీలం చంద్రశేఖర్, శివ శంకర్, సారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2011లో పది వ్యాపార, వాణిజ్య సంఘాల ఐక్యతతో రామగుండం చాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాజేష్‌శర్మ, అశోక్‌రావులను ఎన్నుకోవడం జరిగిందని, రెండవ సారి అధ్యక్ష పదవి ఆశించి భంగపడ్డ రాజేశ్‌శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైన అశోక్‌రావుపై కక్ష పెట్టుకుని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గానికి సహకరించకుండా, సేవా కార్యక్రమాలకు అడ్డుపడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్‌ను బదనాం చేస్తున్నారని ఆరోపించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ పేరిట మరో సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రకటించారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు, రెండవ సంఘానికి తావులేదని, వ్యాపారులు అయోమయానికి గురికావద్దని, రామగుండం చాంబర్ ఆఫ్ కామర్స్ పేరును వాడితే మాత్రం ఊరుకునేది లేదన్నారు.

విజయయాత్రకు తరలిన దళిత నాయకులు


కోరెగావ్‌కు వెళుతున్న దళిత నాయకులు

లక్ష్మీనగర్, డిసెంబర్ 31: మహారాష్ట్రలోని కోరెగావ్ స్మారక స్థూపం వద్ద సోమవారం జరిగే విజయయాత్రకు ఆదివారం గోదావరిఖని నుంచి పలువురు దళిత నాయకులు తరలివెళ్లారు. కార్పొరేషన్ టీ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి మోహన్, లింగమూర్తి, మాదాసు రామమూర్తి, బడికెల కృష్ణ, మల్లేష్, రాంచందర్, సంపత్‌కుమార్, భూమయ్య పాల్గొన్నారు.

టూటౌన్ సీఐగా వెంకటేశ్వర్లు

యైటింక్లయిన్‌కాల, డిసెంబర్ 31: గోదావరిఖని టూటౌన్ సీఐగా చిల్కూరి వెంకటేశ్వర్లు ఆదివారం విధుల్లో చేరారు. ఇటీవల జరిగిన బదిలీల్లో రామగుండం ట్రాఫిక్ సీఐగాపని చేస్తున్న వెంకటేశ్వర్లు టూటౌన్‌కు, టూటౌన్ సీఐ దేవారెడ్డి మంచిర్యాల పీసీఆర్‌కు బదిలీ అయ్యారు.




న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న పెద్దంపేట శంకర్




డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ముందస్తు నూతనోత్సాహం

- విద్యా సంస్థల్లో హుషారుగా న్యూఇయర్ వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు

లక్ష్మీనగర్, డిసెంబర్ 31: కొత్త సంవత్సరానికి ఎంతో జోష్‌తో గోదావరిఖనిలో ముందస్తు స్వాగతవేడుకలు ఆదివారం నిర్వహించారు. విద్యాసంస్థలు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ ఆదివారం మార్కండేయకాలనీలోని సిద్ధార్థ హైస్కూల్ ఆధ్వర్యంలో స్థానిక ఒక ఫంక్షన్‌హాల్‌లో ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, వన్‌టౌన్ సీఐ జీ కృష్ణ పాల్గొని విద్యార్థులకు పోషకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


శివలింగం ఎత్తుకుని ప్రదర్శన ఇస్తున్న విద్యార్థి

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం వి జయానంద్, డైరెక్టర్ తిరుపతి, ట్రాస్మా అధ్యక్షుడు ఏ సమ్మారావు, పోషకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో పెద్దపల్లి జిల్లా డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో న్యూయ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు పెద్దంపేట శంకర్ ముగ్గుల పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

కార్యక్రమంలో నాయకులు దయానంద్‌గాంధీ, సురభి శ్రీధర్, మల్లయ్య, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్: స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సరం 2018 వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి హాజరై నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, రాజిరెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ సలాం పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ల దూకుడు..

- ప్రయాణికుల ప్రాణాలకుముప్పు
- పట్టించుకోని అధికారులు

అంతర్గాం, డిసెంబర్ 31: రామగుండం పట్టణం నుంచి అంతర్గాం, పొట్యాల వరకు గల రోడ్డుపై ప్రయాణించే వారి ప్రాణాలకు భద్రత లేకుండా పోతుంది. గోలివాడ గోదావరినది నుంచి నిత్యం నాలుగు వందలకు పైగా ఇసుక లోడు ట్రాక్టర్లు నడుస్తున్నాయి.

అంతర్గాంచౌరస్తా నుంచి పొట్యాల, ధర్మారం వరకు అభివృద్ధి పనులకోసం ఇసుకలోడ్ ట్రాక్టర్లు విరామం లేకుండా రాకపోకలు సాగుతున్నాయి. అయితే నిత్యం ధర్మారం, వెల్గటూరు, అంతర్గాం, రామగుండం కార్పొరేషన్ పరిధి పట్టణాలకు ఇసుకలోడ్ ట్రాక్టర్లు నడవడం, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు ఇతర వాహనదారులకు సైడ్ ఇవ్వకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇసుక లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్లను అదుపు చేయాల్సిన ట్రాఫిక్ పోలీస్, మైనింగ్‌శాఖ అధికారులు మౌనం పాటించడంతో ఇసుక లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ల డ్రైవర్లకు పట్టపగ్గాలు లేకుండా పోతుంది.


అంతర్గాం రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు

అధికారులు చర్యలు తీసుకోవాలి

-గజెల్లి ఆనందం, ద్విచక్రవాహనదారుడు



నేను రామగుండం నుంచి అంతర్గాంకు వెళుతున్నా. రెండు కిలో మీటర్ల దూరం దుమ్ము మింగుతూ వెళ్లినా ట్రాక్టర్ డ్రైవర్ సైడ్ ఇవ్వలేదు. పక్కకు వెళితే వెంట్రుకవాసిలో ప్రమాదం తప్పింది. రాత్రిపూట రోడ్డుపైకి వెళ్లడం లేదు. గిట్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నా అధికారులు పట్టించుకుంట లేరు.

క్యాలెండర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 31: ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 ఓల్డ్‌సైటాఫీస్‌లో సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రాజెక్టు మేనేజర్ బండివెంకటయ్య ఆవిష్కరించారు. ఉద్యోగుల సమష్టి కృషిఫలితంగా ఉత్తమ ప్రాజెక్టుగా నిలిచిందని, 20 18లో ఇదే స్ఫూర్తితో ప్రాజెక్టుకు మంచిపేరు వచ్చేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఓసీపీ-3 ఉద్యోగులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సేఫ్టీ అధికారి రాముడు, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజ్, ఉద్యోగులు, కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేనేజర్

ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ

కోల్‌సిటీ, డిసెంబరు 31: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి గోదావరిఖనిలో ట్రాఫిక్ రామగుండం ఏసీపీ కార్యాలయాన్ని సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డీసీపీ రవికుమార్, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, ఏసీపీ (టాస్క్‌ఫోర్స్) విజయసారధి, ఏసీపీ(ట్రాఫిక్) వెంకటరమణ, ఏసీపీ సీసీఎస్ చంద్రయ్య, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ రాజమౌళి, నాగరాజు పాల్గొన్నారు.


ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీపీ

సినిమాగైడ్

ఊర్వశి	:	జవాన్
శ్రీనివాస	:	ఒక్కక్షణం
న్యూఅశోక	:	ఎంసీఏ

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

మంథని, డిసెంబరు 31: మండలంలోని ఖానాపూర్‌కు చెందిన పర్మవేణ శంకర్ అనే దివ్యాంగుడికి పుట్టలింగమ్మ చారిటేబుల్‌ట్రస్ట్ నుంచి చైర్మన్ బిట్టు శ్రీనివాస్ ఆదివారం ట్రై సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గట్టయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.



ట్రైసైకిల్ అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తి

» రెండు ప్రభుత్వ కళాశాలల్లో 12 గదుల నిర్మాణం » నేడు మంత్రి ఈటల పర్యటన » ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తరగతి గదులు ప్రారంభం



ప్రారంభోత్సవానికి సిద్ధమైన బాలుర కళాశాల అదనపు భవనం



ప్రారంభానికి సిద్ధమైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

మంథని, డిసెంబర్ 31: ప్రభుత్వ కళాశాలల అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తయ్యాయి. ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలో 12 అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తయ్యాయి. బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో 6, బాలిక జూనియర్ కళాశాల ఆవరణలో 6 గదుల నిర్మాణాలు జరిగాయి. రూ.2 కోట్ల వ్యయంతో రెండు భవనాల నిర్మాణాలు చేపట్టారు. విద్యార్థులకు గదుల కొరత కారణంగా అసౌకర్యంగా ఉండటంతో ఎమ్మెల్యే పుట్ట మధు రూ. 2 కోట్లు మంజూరు చేయించి త్వరితగతిన భవన నిర్మాణాలు పూర్తి కావటానికి చర్యలు తీసుకున్నారు.

సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అదనపు తరగతి గదులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పుట్ట మధులు సోమవారం ప్రారంభించనున్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 320 మంది, బాలికల జూనియర్ కళాశాలలో 230 మంది చదువుతున్నారు. గదుల కొరతతో విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు. అదనపు గదుల నిర్మాణాలు పూర్తి కావడంతో విద్యార్థులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 10 ఏళ్ళ తర్వాత రెండు ప్రభుత్వ కళాశాలలకు తొలిసారిగా అదనపు తరగతి గదులను మంజూరు చేశారు.

నేడు మనఊరు మన ఎమ్మెల్యే

రామగిరి, డిసెంబరు 31: మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం గ్రామాల్లో మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పుట్ట మధుకర్ స్థానిక ప్రజాప్రతినిధులు పర్యటించనున్నారు. మొదటి విడతలో లొంకకేసారం, కల్వచర్లలలో ప్రారంభించగా రెండో విడతలో కూడా ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

కమాన్‌పూర్, డిసెంబర్ 31: పాత సంవత్సరానికి వీడ్కోలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నిర్వహించిన చిన్నారుల డ్యాన్స్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



చెరువుకట్ట పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మంథని, డిసెంబరు 31: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశించారు. ఆదివారం ఐబీ కార్యాలయం ఆవరణలో పూర్తయిన ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయం, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, రావుల చెరువు కట్ట పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పథకాలను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ పుట్ట శైలజ, నాయకులు ఎగోళపు శంకర్‌గౌడ్, తులిసెగారి శ్రీనివాస్, గర్రెపల్లి సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాస్, కొండ శంకర్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని, డిసెంబరు 31: స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కూచిరాజ్‌పల్లిలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను సర్పంచ్ పుట్ట శైలజ పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. దూడపాక దుర్గమ్మ, దాసరి రామక్క, కుటుంబాలను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

బీఎస్పీలో చేరిక

కమాన్‌పూర్, డిసెంబర్ 31: మండలకేంద్రానికి చెందిన సుద్దాల శంకర్ ఆదివారం మంథని నియోజకవర్గం అధ్యక్షుడు జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుద్దాల శంకర్ మాట్లాడుతు బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శితుడై అంబేద్కర్ ఆశయ సాధనకు పార్టీలో చేరడం జరిగిందని, జిల్లా అధ్యక్షుడు బాల కళ్యాన్ పంజా నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంపత్, కె లక్ష్మన్, భాస్కర్, రాజయ్యపటేల్, కల్వల శంకర్, తదితరులున్నారు.

న్యూఇయర్ హంగామా



మద్యం షాపు ఎదుట జనం



కేక్‌లు కొనుగోలు చేస్తున్న యువత

మంథని, డిసెంబరు 31: మధుర జ్ఞాపకాలు, మరిచిపోలేని ఘటనలు మిగిల్చిన 2017 సంవత్సరానికి మంథని డివిజన్ ప్రజలు ఆదివారం అర్ధరాత్రి వీడ్కోలు పలికి 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం మధ్యాహ్నం నుంచే కొత్త సంవత్సర సంబరాలు ప్రారంభమయ్యాయి. మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం మండలాల్లోని యువతీ, యువకులు, పిల్లలు కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలుబేకరీలు, స్వీట్‌హౌజ్‌ల వద్ద రద్దీగా మారాయి. రాత్రి ఏడు గంటల నుంచి ఊరురా, వాడవాడల్లో యూత్, ప్రజలు న్యూ ఇయర్ సంబరాల్లో పాలుపంచుకున్నారు. రాత్రి 12 గంటల సమయంలో కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేశారు. బంధు మిత్రులకు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. మాంసం, మద్యం దుకాణాలు కిటకిటలాడాయి.

దళితమోర్చా సమావేశాన్ని విజయవంతం చేయాలి

మంథని, డిసెంబరు 31: ఈ నెల 5, 6 తేదీలలో వేములవాడలో జరగనున్న బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులు ఆదివారం కోరారు. మంథనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 5న రాష్ట్ర పతాధికారుల సమావేశం, 6న రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి చిన్న రాముతోపాటు నాయకులు హాజరవుతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో దళిత మోర్చ ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు కొండపాక సత్యప్రకాశ్, శ్రీనివాస్, సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు నాగరాజు విగ్రహం ఆవిష్కరణ

మంథని, డిసెంబరు 31: మంథని పట్టణంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన స్వర్గీయ గుండా నాగరాజు విగ్రహాన్ని బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేశారు. నాగరాజు విగ్రహాన్ని మంత్రి ఈటల రాజేందర్‌తో సోమవారం ప్రారంభించనున్నారు. నాగరాజు విగ్రహాన్ని ఎమ్మెల్యే పుట్ట మధు ఏర్పాటు చేయడంపై విద్యార్థి జేఏసీ నేత బెజ్జంకి డిగంబర్ హర్షం వ్యక్తం చేశారు.

ఒకే ఈతలో నాలుగు మేకలు

కమాన్‌పూర్, డిసెంబర్ 31: మండల కేంద్రంలోని గోకుల్‌నగర్‌కు చెందిన దుర్కి కుమార్ మేకల మందలో ఆదివారం ఒక మేకకు నాలుగు మేక పిల్లలు పుట్టాయి. సాధారణంగా ఒకటి లేదా రెండు పుడతాయి.



ఒకే ఈతలో నాలుగు మేక పిల్లలు

మండల అధికారుల ఫోన్ నంబర్లు

మంథని

ఆర్డీవో	7995070705
తహసీల్దార్	7995070741
సీఐ	9440795150
ఎస్ఐ	9440795159
ఎంపీడీవో	9989930744
ఎంఈవో	9490863482
ఈజీఎస్ఏపీవో	7095516073
ఐకేపీ ఏపీఎం	9652404942
ఐబీ జేఈ	9959651148
ఆర్టీసీ డీఎం	9959225923
డాక్టర్	9160305534
పీఆర్ ఏఈ	9703608343

ముత్తారం

తహసీల్దార్	7995070745
ఎంపీడీవో	7095516583
వైద్యాధికారి	8897962423
విద్యాధికారి	8897402224
ఐకేపీ ఎపీఎం	9652404996
ఏపీవో	7095515949
వ్యవసాయ అధికారి	7288894159
ఎస్ఐ	9440795162
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660458
కమాన్‌పూర్	
తహసీల్దార్	7995070737
ఏవో	7288894158
ఎంఈవో	9490126521
ఎస్సై	9440795158
పశువైద్యాధికారి	7330848480
వైద్యాధికారి	9963217732
ఎంపీడీవో9989930738	

రామగిరి

తహసీల్దార్	9440526344
ఏవో	7013366737
ఏఈ	8333923883
ఏంఈవో	9912232062
ఎస్ఐ	9948533656
ఆర్జీ-3 జీఎం	9491144266
ఏపిఏ జీఎం	9491144295
ఎస్‌వోటూ జీఎం	9491144335

ఆశ్రమానికి బియ్యం అందించిన సీఐ మహేందర్

కోల్‌సిటీ,డిసెంబర్ 31 : గోదావరిఖని వన్‌టౌన్ సీఐ మహేందర్ తన పుట్టిన రోజు సందర్భంగా స్థానిక గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూ ఆశ్రమానికి 25కిలోల బియ్యం అందజేసి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. వన్‌టౌన్‌లో ఎస్‌ఐగా పని చేస్తూ సీఐగా పదోన్నతి పొందిన సందర్భంగా మహేందర్‌ను ఆశ్రమ విద్యార్థులు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న సీఐ

దేశంలోనే అగ్రగామిగా నిలబెడుదాం

- ఇల్లులాగా వీధులను కూడా బాగించుకోవాలి...
- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఒక అంకె ర్యాంకుకు ఎగబాకుదాం...
- ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

కోల్‌సిటీ, డిసెంబర్ 31 : దేశంలో ఎక్కడా లేనప్పుడు రామగుండంలో ఇంటింటా చెత్త సేకరణ, కంపోస్టు తయారీ వంటి కార్యక్రమాలు చేసి చూపామని, మళ్లీ మనమే చేయాలని, రామగుండంను దేశంలోనే అగ్రగామిగా నిలబెడుదామని ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖనిలోని ఒక పంక్షన్‌హాల్ మహిళలకు స్వచ్ఛసర్వేక్షణ్-2018పై మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సత్యనారాయణ ప్రసంగించారు.



హాజరైన మహిళలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

తాను చైర్మన్‌గా ఉన్న సమయంలో 12ఏళ్ల క్రితమే ఇంటింటా చెత్త సేకరణకు ప్రణాళికలు చేశామన్నారు. డీఎఫ్‌ఐడీ నిధులతో ట్రైసైకిళ్ల కొనుగోలు చేసి ఇంటింటా చెత్త సేకరణకు శ్రీకారం చుట్టామని, తడి, పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు తయారు చేయడం వంటి కార్యక్రమాలను కూడా విజయవంతం చేశామన్నారు. వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో లిటర్ ఫ్రీ జోన్ పేర చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దామన్నారు. స్వచ్ఛ భారత్‌లో రామగుండంను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంగా, దేశంలో ఒక అంకె ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇందుకు గాను ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత సంస్కృతి చాలా గొప్పదని, తమ ఇల్లులాగానే తమ వీధులు ఉండాలనే భావన ఉంటుందన్నారు. ఇదే విధానం కొనసాగించాలన్నారు. అభివృద్ధికి నిధుల కొరత లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.200కోట్లు ఇచ్చారన్నారు. మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాము



మాట్లాడుతున్న మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ

చెత్త సేకరణకు సంబంధించి అత్యంత ప్రాధాన్యతనిచ్చి కొత్తగా ట్రైసైకిళ్ల కొనుగోలు చేశామని, పారిశుద్ధ్య సేవలకు కూడా ఉపాధి కల్పించామన్నారు. 30వేల చెత్త డబ్బాలను ఇంటింటా పంపిణీ చేశామని, అడిగినవారం దరికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామన్నారు. కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రామగుండానికి మంచి ర్యాంకు వచ్చేందుకు బ్రాండ్ అంబాసిడర్లు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్లు కత్తి కార్తీక, గుమ్మడి ఉజ్వల, యార్లగడ్డ పోలీస్, మ్యాజిక్ రాజా, అధ్యాపకురాలు ప్రశాంతి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, రావుల రాజేందర్, సోమారపు లావణ్య, ముప్పిడి సత్యప్రసాద్, ఉమాదేవి, రాజుమారి, సింహాచలం మాధవి, జనగామ నర్సయ్య, తోట అనసూర్య, నాయిని భాగ్యలక్ష్మి, పీచర శ్రీనివాస్, బాలసాని స్వప్న, ఐఎంఎ అధ్యక్షుడు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఐఓ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థులు

ఫైవింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 31: గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులు నూతన సంవత్సర ఉన్నత శిఖరాలను అధిరోహించేలా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ గోదావరిఖని శాఖ ప్రచారకార్యదర్శి ఆయిషాసిద్దిఖీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇస్మాయిల్, నస్రీన్, అర్షియాగుల్జార్, షబానా, ఆమెనాఫిర్దోసి, ఫర్హానాజ్ పాల్గొన్నారు.

5, 6తేదీల్లో బీజేపీ కార్యవర్గ సమావేశాలు

లక్ష్మీనగర్, డిసెంబర్ 31: వేములవాడలో ఈ నెల 5, 6 తేదీల్లో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మోర్చ జాతీయప్రధాన కార్యదర్శి డాక్టర్ చినరాము, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి చింత సాంబమూర్తి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాలకు పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ధర్మశాస్త్రంకు రూ.10వేల విరాళం



ఆర్థికసహాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

లక్ష్మీనగర్, డిసెంబర్ 31: గోదావరిఖనిలో ధర్మశాస్త్రం నిత్యాన్నదాన వేదిక వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూ.5 భోజనానికి శ్రీరామ విద్యాలయ పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. ఆదివారం స్థానిక తిలక్‌నగర్‌లోని ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుడు కొటం బాబుకు రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మహేందర్, ముప్పు రమేష్, ఉదయ్, విష్ణు, సరస్వతి, శారద పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టండి

కళ్యాణ్‌నగర్, డిసెంబర్ 31: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ నగర అధ్యక్షుడు కాల్వ లింగస్వామి కార్యకర్తలకు సూచించారు. ఆదివారం చౌరస్తాలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆయా డివిజన్ల నూతన అధ్యక్షుల నియామక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సుస్థిర పరిపాలన అందించాలంటే కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతోందని, కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. 2019లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా డివిజన్లకు కాంగ్రెస్ అధ్యక్షుల ను నియమించారు. 8వ డివిజన్ అధ్యక్షుడిగా సిరిసిల్ల శ్రీకాంత్, 10వ డివిజన్ అధ్యక్షుడిగా రాపెల్లి మహేందర్, 15వడివిజన్ అధ్యక్షుడిగా అజారుద్దీన్, 27వ డివిజన్ అధ్యక్షుడిగా చింతల నరేష్, 39వ డివిజన్ అధ్యక్షుని శ్రీనివాస్‌నాయక్, 41వ డివిజన్ అధ్యక్షునిగా చంద్రమౌళి, 42వ డివిజన్ అధ్యక్షునిగా రవికుమార్, 43వ డివిజన్ అధ్యక్షునిగా నల్ల వెంకటేష్, 45వ డివిజన్ అధ్యక్షుడిగా రేణికుంట్ల శ్రీకాంత్‌లను నియమించారు.

2018 గొప్ప సంవత్సరం అవుతుంది

గోదావరిఖని, డిసెంబర్ 31 : 2018నూతన సంవత్సరం రామగుండం ప్రజలకు గొప్ప సంవత్సరం అవుతోందని, ఈ సంవత్సరంలో రామగుండం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందుతోందని ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పేర్కొన్నారు. సంవత్సరమంతా ప్రజలు లాభసాటిగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.200కోట్లు మంజూరు చేశారని, ఈ పనులు ప్రారంభమయ్యాయని, 2018లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ప్రతి డివిజన్‌లో సమస్యలు లేకుండా, అభివృద్ధి పనులు అవసరం లేకుండా చేస్తామన్నారు. అమృత్ పథకం కింద మంజూరైన రూ.89కోట్లతో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. 40వేల కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎల్లంపల్లి నుంచి మిషన్ భగీరథ ద్వారా 50ఎంఎల్‌డీల నీరు సరఫరా కానున్నదని, ప్రతి ఇంటికి 24గంటల మంచినీటి సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. నాగపూర్ పద్ధతిలో డ్రైనేజీ నీటిని రీసైక్లింగ్ చేసే కార్యచరణ కూడా జరుగుతుందన్నారు. ప్రతి ఎకరానికి నీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటి సరఫరా కల్పిస్తామన్నారు. పరిశ్రమల సహకారంతో పాటు స్పెషల్ ప్యాకేజీ తీసుకురావడం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఆర్‌ఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీసీ యూనిట్లు అందుబాటులోకి రానున్నాయని, దీంతో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఫ్లై ఓవర్ కూడా వినియోగంలో కి రానున్నదని, ప్రజల సౌకర్యార్థం డయల్ యువర్ ఎమ్మెల్యేను పునరుద్ధరిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

లివర్ వ్యాధిగ్రస్థునికి స్వర్ణకారుల సంఘం చేయూత



ఆర్థిక సహాయం అందజేస్తున్న చందర్

కళ్యాణ్‌నగర్, డిసెంబర్ 31: లివర్ వ్యాధితో బాధపడుతున్న గణేష్‌నగర్‌కు చెందిన కటుక్కోజుల శంకరచారి కుటుంబానికి స్వర్ణకారుల సంఘం రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో టీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లివర్ వ్యాధితో బాధపడుతూ శంకరాచారి మంచానికి పరిమితమయ్యాడని, నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం గొప్ప విషయమని, శంకరచారికి విరాళం అందించడానికి దాతలుముందుకు రావాలని కోరారు. మందులకు డబ్బులు లేక ముగ్గురు ఆడపిల్లలతో కుటుంబం దుర్భరస్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్‌గౌడ్, కందుకూరి పూర్ణచందర్, రాంనర్సయ్య, సదానందం, శంకర్‌మూర్తి, సత్యనారాయణ, సదానందచారి, నరహరి, గోపీనాథ్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు అందజేత

ధర్మారం, డిసెంబర్ 31: ధర్మారంలోని చిరు వ్యాపారులకు ఆదివారం లయన్స్ క్లబ్ జిల్లా రెండో ఉప గవర్నర్ ఆర్ విజయ జన్మదినోత్సవం సందర్భంగా గొడుగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సామ ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి తలమక్కి రవీందర్‌శెట్టి, సభ్యులు అశోక్, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ హఫీజ్, ఎండీ బాబా, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గొడుగులను అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి

» ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మారం, డిసెంబర్ 31: టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లలో 30 ఏళ్ల అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ సారథ్యంలో జరిగిందని అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తూర్‌లో కుల సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీటీసీ సభ్యుడు తాళ్లపల్లి లింగయ్యగౌడ్, సర్పంచ్ మద్దెల నర్సయ్య, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

అయ్యప్పలకు అన్నదానం

సుల్తానాబాద్, డిసెంబరు 31: సుల్తానాబాద్ మండలం శాస్త్రీనగర్ అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. టీటీఆర్ ఫౌండేసన్ వ్యవస్థాపకులు తానిపర్తి తిరుపతిరావు అయ్యప్ప స్వాములక అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సాయిరి మహేందర్, మేరుగు వెంకటేష్, సతీష్, గందె రాజు, టీటీఆర్ ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ యువత

జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌కుమార్

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 31: తెలంగాణ ముదిరాజ్ జిల్లా యువత అధ్యక్షుడిగా చొప్పరి సంపత్‌కుమార్ ముదిరాజ్‌ను నియామకం చేస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య ఉత్తర్వులు అందించారు. ఈ మేరకు స్థానిక ఐబీ అతిథిగృహ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ తన నియామకం పట్ల కృషి చేసిన మంత్రి ఈటల రాజేందర్, మండల, జిల్లా నాయకులు కొలిపాక రాయమల్లు, పుట్టమొండయ్య, గుర్రాల మల్లేశం, కొలిపాక లక్ష్మినర్సయ్య, గరిగంటి నర్సింహరాజు, పిట్టల రమేష్, కుంభం సంతోష్‌తోపాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రాచీన కళలకు జీవం పోస్తున్న మహిళలు'

» బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 31: కోలాట ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు ప్రాచీన కళలకు జీవం పోస్తున్నారనీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎల్లమ్మ కోలాట బృంద ప్రదర్శనకు ఆదివారం గుజ్జుల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. మహిళల ప్రదర్శనును చూసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. కోలాటం ఆడే మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన వార్డు మెంబర్ జంగ రాజయ్యను కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతంలో పురాతన కాలంలో పండుగల సందర్భంగా కోలాటం ఆడే వారన్నారు. ప్రస్తుతం మురుగున పడిన ఈ కళకు మహిళలు జీవం పోస్తూ చక్కని ప్రదర్శన చేస్తున్నారన్నారు. ఈ నూతన సంవత్సరంలో తెలంగాణ ప్రాంత ప్రజలు సుఖసంతషాలతో ఉండాలన్నారు. అనంతరం రామకృష్ణాఎడ్డికి కోలాట బృందం మహిళలు శాలువాలతో సన్మానించారు.


గుజ్జుల రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

మార్కెట్ ప్రారంభం..

మండల కేంద్రంలో బండ రవీందర్‌గౌడ్ కాంప్లెక్స్‌లో చికెన్, మటన్, ఫిష్ మార్కెట్‌ను గుజ్జుల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. చెరువు శిఖంలో ఈ మార్కెట్ ఉండగా ఇటీవల చెరువు శిఖంలో అక్రమ కట్టడాలను తొలగించగా బండ రవీందర్ కాంప్లెక్స్‌లో ఈ మార్కెట్ ఏర్పాటు చేయగా గుజ్జుల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటుకం సునీల్‌రావు, కిసాన్‌మోరచ జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి, మండల అధ్య క్షుడు జంగ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఎనగందుల వెంకటేష్, జంగ రాజయ్య, అల్లం రాజ య్య, చిలువేరు సంపత్‌కుమార్, చల్లచంద్ర మౌళి, కాల్వ రంజిత్‌రెడ్డి, గూడెపు జనార్ధన్‌రెడ్డ, కాల్వ రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సైకిల్‌ని ఢీ కొట్టిన మోటార్ సైకిల్

హుజూరాబాద్ టౌన్, డిసెంబరు 31: సైకిల్‌ని మోటార్ సైకిల్ ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి ఎల్లయ్య హుజూరాబాద్‌లో కూరగాయలు కొనుగోలు చేసి సైకిల్‌పై ఇంటికి వెళ్తున్నాడు. కరీంనగర్ రోడ్డులో కోర్టు సమీపంలో వెనుక నుంచి మోటార్ సైకిల్ ఢీకొట్టింది. దీంతో ఎల్లయ్యకు కుడికాలు విరిగింది. 108లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కమాన్‌పూర్, డిసెంబరు 31 : మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాల శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన మోదుంపల్లి లింగ య్య(50) ద్విచక్రవాహనం పై గోదావరిఖనిలో తన బంధువుల శుభ కార్యానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగి మరణించాడని తెలిపారు.

గొర్రెల రీ సైక్లింగ్ ముఠా పట్టివేత

▸▸ 230 గొర్రెలు, వ్యాన్ సీజ్

జగిత్యాల టౌన్, డిసెంబరు 31 : ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేసిన గొర్రెలను తిరిగి రీ సైక్లింగ్ చేసే ముఠాను పెగడపల్లి ఎస్సై జీవన్ పట్టుకున్నారు. 230 గొర్రెలతో పాటు తరలిస్తున్న వ్యాన్‌ను సీజ్ చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని డీపీవో కార్యాలయంలో ఎస్పీ అనంత శర్మ విలేకరుల సమావేశం నిర్వహించి ముఠా సభ్యులను అరెస్టు చూపించి వివరాలు వెల్లడించారు. పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన భీమనాతి రాజు అనే దళారి గుంటూరు జిల్లా మాచర్లకు చెం దిన నాగూల్ భాషాతో కలిసి గొర్రెలను రీ సైక్లింగ్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇదే క్రమంలో కరీంనగర్ జిల్లా గంగాధర, జగిత్యాల జిల్లా రాజారాంపల్లి గ్రామాల్లో గల సంతల వద్ద రైతులకు



గొర్రెలను పరిశీలిస్తున్న ఎస్పీ

మాయ మాటలు చెబుతూ ప్రభుత్వం అందించిన సబ్సిడీ గొర్రెలను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంగా ఈ ముఠా కొన్ని రోజులుగా ఇలాంటి చర్యలకు పాల్పడుతుంది. రైతుల వద్ద 420 గొర్రెలను కొనుగోలు చేయగా, 230 గొర్రెలు ప్రభుత్వం అందజేసిన సబ్సిడీ గొర్రెలుగా పెగడపల్లి పశు వైద్యాధికారి విక్రమ్ కుమార్ గుర్తించారు. అదే రోజు ముఠా సభ్యులు వ్యాన్‌లో గొర్రెలను తరలిస్తుండగా పెగడపల్లి బస్టాండ్ వద్ద పట్టుబడటంతో గుట్టురట్టయింది. భీమనాతి రాజుతో పాటు నాగూల్ బాషాలపై చీటింగ్ కేసుతో పాటు మూగ జీ వాల చట్టం కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్పీ అనంత శర్మ వెల్లడించారు. గతంలో మల్యాల ప్రాంతంలో 43, మల్లాపూర్ ప్రాంతంలో 4 సబ్సిడీ గొర్రెలను సీజ్ చేసినట్లు వివరించారు. సబ్సిడీ గొర్రెలు కొనుగోలు చేసే దళారీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్‌బీ సీఐ రాజశేఖర్ రాజు, పెగడపల్లి ఎస్సై జీవన్, సిబ్బంది, బత్తిని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా.. తప్పిన ప్రమాదం



బోల్తాపడిన కారు

ఎలిగేడు, డిసెంబరు 31: మండలంలోని శివపల్లి యాదవనగర్ వద్ద ఆదివారం సాయంత్రం కారు ప్రమాదం జరిగి బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న యువకులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ర్యాకల్‌దేవుపల్లిలో జరిగే ఒక శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. వారిని 108 ద్వారా కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన కారు

సిరిసిల్ల క్రైం, డిసెంబరు 31: రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతన సంవత్సర జోష్‌లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. జిల్లాలోని సిరిసిల్ల, చంద్రంపేట, జిల్లెల్లలో వేర్వేరుగా ప్రమాదాలు జరిగాయి.పట్టణంలోని పద్మనాయక కల్యాణమండపం ఎదుట ఆదివారం రాత్రి ఓ వ్యాపారి కుమారుడు నంబర్‌లేని కారులో అతివేగంగా వెలుతూ ఓ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న చొప్పదండి లక్ష్మణ్, ఆడెపు భాస్కర్ అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని వెంటనే 108వాహనంలో చికిత్స కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం నుంచి వ్యాపారి కుమారుడు తప్పించుకొని కారులో పరారయ్యేందుకు ప్రయత్ని స్తుండగా వెనకవైపు ఆగి ఉన్న ఇసుక లారీనీ ఢీకొట్టాడు. దీంతో కారు దెబ్బతింది. అయినప్పటికీ వ్యాపారి కుమారుడు కారును వదిలేసి పరారయ్యాడు. సిరిసిల్ల మండలంలోని చంద్రంపేట చౌరస్తావద్ద ఓ టిప్పర్ కారును ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ కారులో వెలుతున్న యవకుడు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఇదే రాత్రి తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల క్రాసింగ్ వద్ద అతివేగంగా వెలుతున్న రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సత్యం అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని చికిత్స కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సిరిసిల్ల సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

భార్య, కొడుకు హత్యపై హుజూరాబాద్‌లో విచారణ

హుజూరాబాద్ రూరల్, డిసెంబరు 31: మంచిర్యాల రూరల్ సర్కిల్ పరిధిలోని సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్‌లో ఆదివారం జరిగిన భార్య, కొడుకుల హత్యపై అక్కడి పోలీసులు హుజూరాబాద్‌లో విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి ఉపాధి కోసం వచ్చిన మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామానికి చెందిన సంపంగి శ్రీనివాస్ తన సమీప బంధువుల ఇంటికి ఉపాధి కోసం వచ్చాడు. ఈ క్రమంలో మంచిర్యాలకు చెందిన రజితతో శ్రీనివాస్‌కు గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో వారి ఇరువురి మధ్య కుటుంబ కలహాలు తలెత్తాయి. ఈ క్రమంలో పెద్ద మనుషుల సమక్షంలో వారి ఇరువురికి పంచాయతీ నిర్వహించి ఒకటి చేశారు. దీంతో రజిత గర్భం దాల్చింది. తాగుడుకు బానిసైన శ్రీనివాస్ రజితతో నిత్యం గొడవ పడడంతో రజిత తల్లిదండ్రులు ఆమెను మంచిర్యాలకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో చిన్నచిన్న దొంగతనాలకు అలవాటు పడి పోలీసులకు చిక్కిన శ్రీనివాస్ జైలు పాలయ్యాడు. ఇదే క్రమంలో రజిత కుమారుడికి జన్మనిచ్చింది. ఇటీవలనే శ్రీనివాస్ జైలు నుంచి విడుదలయ్యాడు. తన ప్రవర్తనను మార్చుకొని భార్యను మంచిగా చూసుకుంటానని అత్తమామలను నమ్మించి మంచిర్యాలలోనే భార్యతో ఉంటున్నాడు. ఇదే క్రమంలో మరోసారి గత తగాదాలను దృష్టిలో ఉంచుకొని ఆదివారం భార్యతో గొడవ పడి రజితతో పాటు ఐదు నెలల కుమారుడిని దారుణంగా హత్య చేశాడు. ఈ విషయంపై విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీసులు హుజూరాబాద్ మండలంలోని రాంపూర్‌కు చేరుకొని నిందితుడైన శ్రీనివాస్ అక్కబావలైన సుజాత-వెంకటమల్లును హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేపట్టారు.

వృద్ధుడి సజీవ దహనం

కోరుట్లరూరల్, డిసెంబర్ 31: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం గుడిసె కాలిపోగా ఓ వృద్ధుడు అందులోనే సజీవ దహనమయ్యాడు. గ్రామ శివారులో నూతిపెల్లి పోత లింగయ్య(85) గుడిసెలో ఒంటరిగా నివాస ముంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే తిని పడుకున్న అతను తెల్లారేసరికి సజీవ దహనమయ్యాడు.



పోత లింగయ్య(ఫైల్)

గుడిసెలోని దీపంతో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి నిప్పంటుకున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. కోరుట్ల ఎస్సై రవికుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మల్లన్న గుట్టపై గుర్తు తెలియని మృతదేహం



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై స్వరూప్ రాజ్

గంగాధర, డిసెంబర్ 31 : గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ మల్లన్న గుట్టపై ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. జనసంచారం లేని మల్లన్న గుట్టపై గుర్తు తెలియని వ్యక్తి సుమారు నెల కిందటే మరణించినట్టు తెలుస్తుండగా, మృతదేహం అస్తిపంజరంగా మారింది. మృతి చెందిన వ్యక్తి ఎవరు.? మల్లన్న గుట్టపైకి వచ్చి ఎలా మృతి చెందాడనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు మల్లన్న గుట్టపై గుర్తు తెలియని శవం ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై స్వరూప్‌రాజ్ మృతదేహాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి సుమారు షూ, ఫ్యాంట్, షెర్టు ధరించి ఉండగా, పక్కనే క్రిమిసంహార మందు డబ్బ కూడా పడి ఉంది. దీంతో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడనే అనుమానాన్ని పోలీసులు, స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి ఎవరు..ఎలా మృతి చెందాడనే కోణంలో విచారణ చేపట్టామని ఎస్సై స్వరూప్ రాజ్ వివరించారు.

● మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

మల్లన్న గుట్టపై లభ్యమైన మృతదేహం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన మారేపు స్వామిదాస్‌గా పోలీసులు గుర్తించారు. స్వామిదాస్ క్రిమిసంహారక మందు సేవించి సుమారు రెండేళ్ల క్రితం మృతిచెంది ఉంటాడని ఎస్సై స్వరూప్ రాజ్ వివరించారు. అయితే ఎందు కోసం ఇక్కడికి వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడనే విషయాన్ని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కుట్రపూరితంగా బస్సు దహనం



మాట్లాడుతున్న ఏసీపీ

వైరా, డిసెంబరు 31: ఎంఆర్పీఎస్‌కు చెందిన వారు కుట్రపూరితంగా ఖమ్మం జిల్లా వైరా ఆర్టీసీ బస్టాండులో బస్సును దహనం చేశారని వైరా అసిస్టెంట్ పోలీసు కమీషనర్(ఏసీపీ) డి.ప్రసన్నకుమార్ తెలిపారు. కేసులో ప్రథమ నిందితుడు మాచర్ల క్రాంతి, నాలుగో నిందితుడు అన్నెపోగు నరేష్‌ను ఆదివారం సాయంత్రం అరెస్టు చేసి మధిర కోర్టుకు రిమాండ్ చేశారు. వైరా సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ డిసెంబర్ 17న మందకృష్ణ మాదిగను అరెస్టు చేయటం, బెయిల్ రాకపోవడంతో మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథపాలెం మండలంలోని మంచుకొండకు చెందిన మాచర్ల క్రాంతి, ఈ కేసులో రెండో నిందితుడు శరత్ (ఆదిలాబాద్), మూడో నిందితుడు వినయ్‌చంద్ అలియాస్ నాని (కరీంనగర్) అర్ధరాత్రి 1.20గంటల సమయంలో క్రాంతి, శరత్ బస్సులోపల నాలుగు లీటర్ల పెట్రోలు చల్లి నిప్పంటించారని తెలిపారు. ప్రజల, ప్రభుత్వం ఆస్తుల ధ్వంసం చేస్తే కఠినంగా శిక్షిస్తామని ఏసీపీ ప్రసన్నకుమార్ హెచ్చరించారు. సీఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బందిని అభినందించారు. వైరా సీఐ నాయుడు మల్లయ్యస్వామి, వైరా, చింతకాని, తల్లాడ ఎస్ఐలు టి.నరేష్, మొగిలి, మేడ ప్రసాద్ పాల్గొన్నారు.

బుగ్గారంలో చోరీలు



బీరువా పగులగొట్టిన దుండగులు

బుగ్గారం, డిసెంబరు 31 : బుగ్గారం మండల కేంద్రంలో శనివారం రాత్రి ఏడు ఇళ్లలో చోరీలు జరిగాయి. బాధితులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం రాత్రి తాళాలు వేసి ఉన్న ఏడు ఇళ్ల తలుపులు పగులగొట్టి మూడు ఇళ్లలో రూ.1.30 లక్షల నగదు, 4 తులాల బంగారం చోరీ చేశారని తెలిపారు. కప్పల పోచవ్వ ఇంట్లో రూ.1.30 లక్షల నగదు, రెండు తులాల బంగారం, 75 తులాల వెండి చోరీ చేశారు. ఆదిమల్ల లక్ష్మీ ఇంట్లో తులం బంగారం, పుట్టపాక మల్లవ్వ ఇంట్లో తులం బంగారం చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. ఘటనను తెలుసుకున్న తర్వాత క్లూస్ టీమ్ రంగంలోకి దిగి చోరీ జరిగిన పలు ఇళ్లను పరిశీలించి, ఆనవాళ్లను, వేలి ముద్రలను సేకరించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కొడిమ్యాల, డిసెంబర్ 31 : మండలంలోని చెప్యాల గ్రామంలో వడ్లకొండ లచ్చయ్య ఇల్లు విద్యుదాఘాతంతో దగ్ధం అయ్యింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్విచ్ బోర్డ్ వద్ద మెరుపులు రావడంతో ఇల్లు దగ్ధం అయ్యిందని తెలిపారు. ఫైరింజన్ అధికారులు మంటలను అదుపులోకి తెవడంతో ప్రమాదం తప్పింది. ఇంటిలోని వస్తువులు కాలిపోవటంతో కుటుంబం వీది పాలైందని, దాతలు ఆదుకోవాలని వృద్దులు కోరుతున్నారు.

నృసింహుడి ముక్కోటి ఆదాయం రూ 9,36,937

ధర్మపురి, డిసెంబర్, 31: ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సంద ర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి రూ 9,36,937 ఆదాయం లభించినట్లు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి, సహాయ కమీషనర్ నాయిని సుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల పూజల టిక్కెట్ల ద్వారా రూ 1,02,934, ప్రసాదాలు విక్రయాల ద్వారా రూ 2,57,760, ముక్కోటి పూజల ద్వారా రూ 4,00,481, ప్రత్యేక దర్శనం ద్వారా రూ 91,550, అన్నదానం కోసం విరాళాలు రూ 84,212 ఆదాయం లభించినట్లు ఆమె వివరించారు.



ధర్మపురిలోని నృసింహుడి ఆలయం

ప్రభుత్వం భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

▸▸ హైకోర్టు రిటైర్డు జస్టిస్ చంద్రకుమార్

శంకరపట్నం, డిసెంబరు 31: ప్రభుత్వం భూనిర్వాసితులకు న్యాయం చేసేవిధంగా ప్రత్యేక చర్యలు తీసువాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మొలంగూర్ క్రాస్ హైవే పక్కన రోడ్డు వెడల్పులో భవనాలు, ప్లాట్లు కోల్పోతున్న బాధితులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మిషన్ భగరథకు సంబంధించిన పైపులైను నిర్మాణ పనుల వలన ఒకే వైపు నుంచి రోడ్ వెడల్పు చేయుటకు అధికారులు మార్క్ ఔట్‌చేయడం విచాకరమన్నారు. దీంతో భవనాలు, ప్లాట్లు కోల్పోయే విధంగా ప్రభుత్వం తీసుకునే చర్యలను విరమించుకోవాలన్నారు.ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా అధికార యంత్రాంగం రోడ్డు వెడల్పులో మార్గదర్శకంగా వ్యవహరించాలన్నారు.అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌లో కేవలం సర్వే నెంబర్లు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ సర్క్యులర్‌లో భవనాలు, ప్లాట్లు, షాపులకు సంబంధించిన వివరాలు లేకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంలోప్రభుత్వం జారీచేసిన సర్క్యులర్‌పై అను మానాలుఉన్నాయన్నారు. ముఖ్యంగా భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని ఆయన ప్రకటించారు. ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో పేదలకు అన్యాయం చేస్తే పోరాటాలు నిర్వహిస్తామని లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్వాడి సుదర్శన్‌లు అన్నారు. అదే విధంగా తాడికల్ గ్రామ శివారులో భూ నిర్వాసితులను కలిసి భూములు కోల్పోతున్న వివరాలను హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్ అడిగి తెలుసుకున్నారు. న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల యువజన సంఘాల కో-కన్వీనర్ ఊకంటి మధుకర్, భూ నిర్వాసితుల పోరాట కమిటీ కన్వీనర్ దండు కొంరయ్య, మొలంగూర్ ఎంపీటీసీ వావిలాల రాజు, మాజీ సర్పంచ్ దండు సాయిలు, భూ నిర్వాసితులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ హైకోర్టు న్యాయమూర్తి

మానవత్వం లేదు ప్రభుత్వానికి..

▸▸ హైకోర్టు రిటైర్డు జస్టిస్ చంద్రకుమార్

తంగళ్లపల్లి, డిసెంబర్ 31: నేరెళ్ల భాధితుల పట్ల ప్రభుత్వం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తుందని హైకోర్టు రిటైడ్ జడ్జీ చంద్రకుమార్ విమర్శించారు. ఆదివారం రాత్రి తంగళ్లపల్లి మండలం నేరెళ్ల భాదితులను ఆయన పరామర్శించారు. అనంతరం వారితో కలిసి కేసు వివరాలు తదితర అంశాలు చర్చించి విలేఖరుల సమావేశంలో మాట్లడుతు చట్టం అనేది అందరికి ఒక్కటే తప్పు చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వీడియో చిత్రీకరణతో బాధితుల స్టేట్‌మేంట్ రికార్డు చేయాలని అన్నారు. చిత్ర హింసలకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసులు 307 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తన సర్వీస్‌లో ఇటువంటి కేసును చూడలేదని తప్పు చేసిన అధికారులను ప్రభుత్వం ఎందుకు వెనకేసుకోస్తుందని ప్రశ్నించారు.పోలీసుల దెబ్బలతో వారు పనిచేసుకునే పరిస్థితులలో లేరని ప్రభుత్వం బాధిత కుటుంబాలకుఒక్కోక్కరికి రూ.25లక్షల నష్ట పరిహారంతో పాటు మూడు ఎకరాల స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జాక్ నాయకుడు మర్వాడి సుదర్శన్ మాట్లడుతూ కేసీఆర్ బంధువుకు చెందిన ఇసుక క్వారీలు ఉన్నయి కాబట్టి చర్చలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇసుక అక్రమంగా తరలిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్నారని ఆరోపించారు. నేరెళ్ల భాధితులకు న్యాయం జరగాలని ధళిత లిబేరేషన్ ఫ్రంట్, తెలంగాణ సోషల్ జస్టీస్, జాక్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో భాధితులు పెంట భానయ్య, కొల హరీష్, పసుల ఈశ్వర్, చేప్యాల బాలరాజ్, బత్తుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రకుమార్

ఉత్సాహంగా కయాకింగ్ కనోయింగ్ రోయింగ్

వాటర్ స్పోర్ట్స్ మారథాన్

▸▸ పోటీలను ప్రారంభించిన కమిషనర్ శశాంక

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 31: కయాకింగ్ కనోయింగ్ రోయింగ్ వాటర్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఆదివారం ఉదయం 6.30 గంటలకు లోయర్ మానేర్ డ్యాంలో కయాకింగ్ కనోయింగ్ రోయింగ్ వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఆనంద్ రెస్క్యూ, లైఫ్ సేవింగ్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె శశాంక జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని పలువురు ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపారు. 5కే ఎం మారథాన్ నిర్వహించగా ఈ పోటీల లో కే2, సీ1 విభాగాలలో క్రీడాకారులు పోటీ పడ్డారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ శశాంక, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, కయాకింగ్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో లేక్ పోలీస్ ఎస్ఐ రవి, రాష్ట్ర డ్రాగన్ బోట్స్ అధ్యక్షురాలు జకుంటి రేణుక ఆనందం, జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేన శివకుమార్, కయాకింగ్ కనోయింగ్ కోచ్ జె ఆనందం, పీఈటీలు, పీడీలు, సీనియర్ క్రీడాకారులు, రీజినల్ స్పోర్ట్స్ క్రీడాకారులు, మానేర్ వాకర్స్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన పోటీలబహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఇంX చార్జి జిల్లా యువజన క్రీడాధికారి ఎన్ సిద్ధారెడ్డి, వాటర్ స్పోర్ట్స్‌కోచ్ జె ఆనంద్ పాల్గొని మెమెంటోలు, బహుమతులను ప్రదానం చేశారు.



కనోయింగ్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శశాంక

● పోటీల ఫలితాలు...

5 కిలోమీటర్ల ఓపెన్ కయాక్ కే2లో అఖిల, జె సాత్విక ప్రథమ, శృతేజ, భవ్యశ్రీ ద్వితీయ, చందన, గౌతమ్ తృతీయస్థానాలు సాధించారు. సీ1లో పి సింధూజ ప్రథమ, కె నర్సింహరాయుడు ద్వితీయ, పి గౌతమ్ తృతీయ స్థానాలను సాధించారు.

తెలంగాణ టీ-20 మొదటి దశ
విజేత కరీంనగర్ జట్టు

▸▸ రెండవ దశలో ఆదిలాబాద్‌తో మ్యాచ్



టీ-20 మొదటి దశ విజేత కరీంనగర్ జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబర్ 31: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ జోన్ స్థాయి మొదటి దశ క్రికెట్ పోటీలలో కరీంనగర్‌జట్టు విజేతగా నిలిచింది. ఈనెల 29, 30, 31 తేదీల లో గోదావరిఖని, జగిత్యాలలో నిర్వహించిన వెంకటస్వామి స్మారక తెలంగాణ టీ20 అంతర జిల్లాల క్రికెట్ పోటీలలో జిల్లా జట్టు పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల జట్లపై గెలుపొంది మొదటి స్థానం సాధించింది. దీంతో జిల్లా జట్టు రెండవ దశకు చేరింది. రెండవ దశలో జిల్లా జట్టు ఆదిలాబాద్ జోన్‌లో విజేతజట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్ వేదికను, తేదీలను త్వరలో ప్రకటిస్తారని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీటీ20 పోటీల డైరెక్టర్ వి ఆగంరావు తెలిపారు. రెండో దశ పోటీలో విజేతకు రూ. ఒక లక్ష నగదు బహుమతిని హెచ్‌సీఎ అందించనుంది. కరీంనగర్ జట్టుకు కోచ్ మేనేజర్లుగా కె మహేందర్‌గౌడ్, డి శ్రీనివాస్, చందులు వ్యవహరిస్తున్నారు.ఈసందర్భంగా జిల్లా జట్టును జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగంరావు, జె జగన్‌మోహన్‌రావు, సభ్యులు పి మనోహర్‌రావు,కెమహేందర్‌గౌడ్, వైసుకుమార్‌రావు, ఎన్ మురళిధర్‌రావు, కోచ్‌లు డిశ్రీను, చంద్ అభినందించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే అధ్యయన యాత్రలు

▸▸ ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీ-జేఏసీ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు

హుజూరాబాద్‌రూరల్,డిసెంబరు 31: తెలంగాణ రాష్ట్ర సాధనలో అప్పటి ఉద్యమ పార్టీగా ఉన్న టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించేందుకే తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అన్ని నియోజకవర్గాల్లో టీ-జేఏసీ ఆధ్వర్యంలో అధ్యయన యాత్రలు చేపట్టినట్లు టీ-జేఏసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ జక్కోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో టీజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ అధ్యయన యాత్రకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని దళిత కాలనీలో సమగ్ర వ్యవసాయ విధానం, రైతు ఆత్మహత్యలు, మూడెకరాల భూమి, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, విద్యుత్ షాక్ మరణాలు, ప్రజల నుంచి వివరాలను సేకరించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నఇప్పటి వర కు ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం టీ-జేఏసీ జిల్లా చైర్మన్ ముక్కెర రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు 3321 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం మాత్రం కేవలం 720మంది రైతులు మాత్రమే చనిపోయారని తప్పుడు ని వేదికలు రూపొందించిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోనే 112మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నరన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆత్మ హత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ఉద్యో గాల భర్తీని చేయాలంటూ తలపెట్టిన కొలువుల కొట్లాటపై కూడా ప్రభుత్వం దృష్టి ఉంచి అరెస్టులు చేసి, నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వం గా నిలిచిందన్నారు. కార్యక్రమంలో టీ-జేఏసీ జిల్లా చైర్మ న్ ముక్కెర రాజు,టీ-జేఏసీ హుజూరాబాద్ చైర్మన్‌ఆవునూరి సమ్మయ్య, నాయకులు పత్తివేణుగోపాల్‌రెడ్డి, ప ల్కల ఈశ్వర్‌రెడ్డి, వంగల హన్మంత్‌గౌడ్, వేల్పుల రత్నం, పాక సతీష్, తిరునహరి వెంకటప్రసాద్, గోపగాని లింగ య్య, కళ కోటకిషన్‌రావు, ఎనగందులవెంకటేశ్వర్లు, ఐలయ్య, పసులస్వామి, మోరె సతీష్, రవీందర్, సమ్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీ-జేఏసీ రీజినల్ కో-ఆర్డినేటర్

Define population and community

Jr. Inter Botany

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?

Ans. Some soil or sediment is present in secondary succession.

2. Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?

Ans. Lichens are pioneer species.

3. Give any two examples of xerarch succession.

Ans. Newly cooled larva, bare rock, desert.

4. Name the type of land plants that can tolerate the salinities of the sea.

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. Define population and community.

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.

Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.

2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. Hydrophytes show reduced xylem. Why ?

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.

Hydrophytes are 5 types based on the way of developing in water.

1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.

2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.

3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia

4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria

5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. Enumerate the morphological adaptations of hydrophytes.

Ans. Morphological adaptations in hydrophytes :

1) Roots may be absent or poorty developed.

2) In some plants submerged leaves compensate for roots.

3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.

4) In some plants, root caps are replaced by root pockets.

5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.

6) Stem is long, slender and flexible.

7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.

8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. List out the anatomical adaptations of hydrophytes.

Ans. Anatomical Adaptations :

1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.

2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.

3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.

4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).

5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.

6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.

7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. Write a brief account on classification of xerophytes.

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.

1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus

2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.

Eg : (a) Root succulents - Asparagus;

(b) Stem succulents - Opuntia;

(c) Leaf succulents - Bryophyllum, Aloe

3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. Enumerate the morphological adaptations of xerophytes.

Ans. Morphological adaptations in xerophytes :

1) Roots are long with extensive branching spread over wide areas.

2) Root hairs and root caps are very well developed.

3) Stems are usually covered by hairs and or waxy coatings.

4) Stems are stunted, woody, hard and covered with thick bark.

5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. Give in detail the anatomical adaptations shown by xerophytes.

Ans. Anatomical adaptations :

1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.

2) Epidermal cells are thick walled and may have silica crystals.

3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.

4) Leaves and stem of Calotropis consists of waxy coating.

5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.

6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.

7) Mechanical tissues are very well developed.

8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National

Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.

Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.

Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.

Last Date to Apply: January 10, 2018

Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.

Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National

Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.

Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.

Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.

Last Date to Apply: January 15, 2018

Application: Application can be submitted online.

Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National

Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.

Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.

Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.

Last Date to Apply: January 15, 2018

Application: Applications can be made online only.

Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

రక్త సంబంధాలు



Panditi
Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమారుడు - మేనల్లుడు
సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్ డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్ రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యార్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

[redacted] బిట్స్..

2న మధ్యాహ్న భోజన వర్కర్ల ధర్నా

పెద్దపల్లిటౌన్, డిసెంబరు 31: ఈ నెల 2న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్ల అసోసియేషన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రభుత్వం అతి తక్కువ వేతనాలు ఇస్తోందన్నారు. అవి కూడా ప్రతి నెల చెల్లించకపోవడంతో వర్కర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిని నిరసిస్తూ ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి మధ్యాహ్న భోజన వర్కర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ వర్కర్స్ నూతన జిల్లా కమిటీ

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 31: తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా ప్రథమ మహాసభల్లో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల నిర్వాహకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి జనగామ రాజమల్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా రమణ, ప్రధాన కార్యదర్శిగా సావనపెల్లి వెంకటస్వామి, కోశాధికారిగా ఈర్ల నర్సమమ్మ, ఉపాధ్యక్షులుగా మల్లారపు కొమురయ్య, నాగమణి, కనుకుంట్ల కర్ణాకర్, సమ్మక్క, జయరాజ్, కార్యదర్శులుగా కిషన్‌నాయక్, పాముకుంట్ల సునిత, శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, ఆనంద్, సాగర్, రాజేందర్, భూమయ్య, రవీందర్‌తోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

చిరువ్యాపారులకు గొడుగులు అందజేత

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 31: లయన్స్ క్లబ్ రెండవ ఉపగవర్నర్ డాక్టర్ రేకుపల్లి విజయ జన్మదినం సందర్భంగా స్థానిక జెండా కూడలిలో ఆదివారం చిరువ్యాపారులకు గొడుగులు అందించారు. ఈ సందర్భంగా పులిహోరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌అధ్యక్షుడు నిట్టూరు శ్రీనాథ్‌కుమార్, జోన్ చైర్మన్ కావేటి రాజగోపాల్, బాబురావు, విజయకుమార్, అజీజ్, దూడం కనుకయ్య, నరసింహస్వామి, కజ్జపు భగవాన్, జయపాల్‌రెడ్డి, కొమ్ము కరుణాకర్, హన్మంతరావు, దొమ్మటి కనుకయ్య, కొమ్ము తిరుపతి, మెతుకు తిరుపతి, డాక్టర్ కిరణ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం..

పెద్దపల్లిటౌన్, డిసెంబరు 31: తెలంగాణ ముదిరాజ్ మహాసభ నియోజక వర్గ అధ్యక్షుడిగా కుంభం సంతోష్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు పుట్ట మొండయ్య ఆదివారం నియామకపు పత్రాన్ని అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాలతో సంతోష్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేష్ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

డీసీపీ విజేందర్ రెడ్డి సేవలు మరువలేనివి

పదవీ విరమణ సభలో సీపీ విక్రమ్ జీత్ దుగ్గల్

పెద్దపల్లి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): విజేందర్ రెడ్డి సేవలు జిల్లా పోలీసు శాఖకు ఎంతగానో ఉపయోగపడ్డాయని రామగుండం కమిషనరేట్ సీపీ విక్రమ్ జీత్ దుగ్గల్ అన్నారు. ఆదివారం పదవీ విరమణ పొందిన డీసీపీకి, బదిలీపై వెళ్లిన ఏసీపీ సింధూశర్మకు పెద్దపల్లి నందన గార్డెన్ లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్‌రెడ్డి దంపతులను, సింధూశర్మను పోలీసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, అందులో భాగంగా పోలీస్ కమిషనరేట్‌లను ఏర్పాటు చేసిందన్నారు. డీసీపీ సిటీలో విధులు నిర్వహించి షీ టీంల ఏర్పాటు, భరోసా కార్యక్ర మాలను నిర్వహించారని, అక్కడి అనుభవంతో జిల్లాలో పటిష్టవంతంగా వాటిని అమలు చేశారని అన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ తనకు డీసీపీ ఇక్కడకు వచ్చిన తర్వాతనే పరిచయమయ్యాడని, ఒకే రోజు ఆయన, నేను పదవీ విరమణ చేయడం యాధృచ్ఛికమని అన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ఈశ్వర్ మాట్లాడుతూ తక్కువ కాలంలోనే మం చి పేరు తెచ్చుకున్న అధికారి అని కొనియాడారు. ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు మాట్లాడుతూ ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని అన్నారు. పదవీ విరమణ పొందిన డీసీపీ విజేందర్‌రెడ్డి మా ట్లాడుతూ 32 సంవత్సరాల సర్వీసును విజయవంతంగా పూర్తి చేశానని, ఎస్‌ఐ నుంచి డీసీపీగా ఎదుగుతానని ఊహించలేదని అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేయలేదని అన్నారు. డీసీపీగా ఇక్కడ పని చేయడం సంతోషాన్ని ఇచ్చిందని, సీపీ దుగ్గల్ ఎన్నడు కూడా టెన్షన్‌కు గురి చేయలేదని అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో తన భార్య సునిత పాత్ర గొప్పదని అన్నారు. తొలిసారిగా ఇక్కడి ఏసీపీగా పదవి బాధ్యతలు నిర్వహించిన సింధూశర్మ సేవలను కొనియాడారు.

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌కు సన్మానం..

పదవీ విరమణ పొందిన జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్మన్ ఎలు వాక రాజయ్య, సీపీ దుగ్గల్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ శశాంక, డిప్యూటీ డీసీపీ రవికుమార్, మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్‌రావు, సింగరేణి ఆర్జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పెద్దపల్లి ఏసీపీ హబీబ్ ఖాన్, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విజయ సారథి, సీఐలు ఎడ్ల మహేష్, నటేష్, రాములు, గజ్జి కృష్ణ, ఎస్‌ఐలు జగదీష్, విజేందర్, పెద్దపల్ల జడ్పీటీసీ యాట దివ్యారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


డీసీపీ విజేందర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్

జిల్లా కలెక్టర్‌గా మంచిర్యాల కలెక్టర్‌కు బాధ్యతలు

» మంచిర్యాలలోనే పదవీ బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా వ్యవహరించిన ఎస్ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పదవీ విరమణ పొందడంతో మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కు జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆయన మంచిర్యాలలో తన క్యాంపు కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఉదయం 11 గంటలకే పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని అధికారులు ఎదురుచూశారు. ఆయన రాకపోవడంతో కలెక్టరేట్ కార్యాలయ అధికారులకు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి చార్జీ హ్యాండ్ ఓవర్ చేశారు. మంచిర్యాల కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి ఏవో నాగార్జున వెళ్లి కలెక్టర్ కర్ణన్ ను కలిశారు. ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలను కరీంనగర్ జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు ఇస్తారని అంతా భావించారు. రాత్రి 11 గంటల వరకు కూడా ఆయనకే బాధ్యతలు ఇస్తున్నారని ప్రచారం జరిగింది. అనూహ్యంగా మంచిర్యాల కలెక్టర్‌కు బాధ్యత లను అప్పగించారు. కొన్ని జిల్లాలను తగ్గిస్తున్నారని, అందులో పెద్దపల్లి జిల్లాను కూడా తీసేస్తున్నారని వచ్చిన వార్తల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టర్‌కు ఆ బాధ్యతలను ఇస్తే నిజమేనని అనుకుంటారని చివరి నిమిషంలో మంచిర్యాల కలెక్టర్ అదనపు జిల్లా బాధ్యతలను ఇచ్చినట్లుగా తెలుస్తున్నది.

కలెక్టర్‌గా విధులు నిర్వహించడం జీవితంలో మరువలేను..

» పదవీ విరమణ సభలో ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి


హాజరైన అధికారులు


ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

పెద్దపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ జీవితంలో కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తానని ఊహించ లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం వల్ల జేసీగా, ఇన్‌చార్జి కలెక్టర్‌గా విధులు నిర్వహించడం జీవితంలో మరువలేనని, జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతో సహకరించారని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పదవీ విరమణ పొందిన ప్రభాకర్ రెడ్డికి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు సభను ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్‌గా, ఇన్‌చార్జి కలెక్టర్‌గా మెరుగైన సేవలందించారని అన్నారు. తనపై నమ్మకం ఉంచి కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమయ్యే భూములను ఇచ్చి సహకరించిన రైతులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ కాలంలో 98 శాతం వరకు భూసేకరణ చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చానని, జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చేందుకు ఈ రెండు మాసాల కాలంలో వంద శాతం మరుగుదొడ్లను నిర్మించామని, ఇందుకు డీఆర్‌డీఓ, ఎంపీడీఓలు, ఫీల్డ్ స్టాఫ్, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కృషి చేయడం వల్లనే విజయవంతమయ్యామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడారు.

అనంతరం జిల్లా అధికారులతో పాటు, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, రైస్‌మిల్లర్ల సంఘం ప్రతినిధులు, టీఎన్‌జీఓ సంఘం నాయకులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, మంథని ఆర్డీవో పద్మయ్య, ఇన్‌చార్జి డీఆర్‌డీవో ప్రేమ్‌కుమార్, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ రాజన్న, డీసీవో చంద్రప్రకాశ్ రెడ్డి, డీపీవో సుదర్శన్, డీఈవో వెంకటేశ్వర్ రావు, సీపీవో రవీందర్, సివిల్ సప్లయీస్ మేనేజర్ లక్ష్మినారాయణ, డీఏవో తిరుమల ప్రసాద్, ఇతర శాఖల అధికారులు కృష్ణమాచారి, కృష్ణమూర్తి, వేంకటేశ్వర్ రావు, రాజవీరు, మల్లేశం, డీపీఆర్ వీరయ్య, కలెక్టరేట్ ఏవో నాగార్జున, సూపరింటెండెంట్ ప్రకాశ్, జిల్లా అధికారులు, టీఎన్జీవో సంఘం నాయకులు బొంకూరి శంకర్, రాంకిషన్ రావు, రైస్‌మిల్లర్ల సంఘం నాయకులు రాంరెడ్డి, రాజేందర్. తహసిల్దార్లు పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యం'


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్యశ్రీ ద్వారా అందని వైద్యసేవలను సీఎం రిలీఫ్ ఫండ్‌ద్వారా సీఎం కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో పలువురికి చెక్కులను పంపిణీ చేశారు. పెద్దపల్లికి చెందిన పొన్నం దివాకర్‌రెడ్డికి ముందస్తు శస్త్ర చికిత్స కోసం రూ.7లక్షల చెక్కును అందించారు. ఓదెల మండలం కేంద్రానికి పల్కపాటి మల్లయ్యకు రూ. 20 వేలు, పెద్దపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన సరితకు రూ.5 వేలు, చందపల్లి గ్రామానికి చెందిన రాజంకు రూ.14,500, శ్రీరాంపూర్ మండలం పందిల్లకు చెందిన సాగర్‌కు రూ.16,000, సుల్తానాబాద్ మండలం తొగర్రాయికి చెందిన అరుణ్‌కుమార్‌కు రూ.9500ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీరావు, దాసరి చంద్రారెడ్డి, గంట రమేష్, హబీబ్, శ్రీనివాస్, ఓదెల ఎంపీటీసీ బోడకుంట శంకర్, పందిల్ల సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ వింగ్ అకాడమిని ప్రారంభించిన ఎస్సై

పెద్ద పల్లి టౌన్ డిసెంబర్ 31: న్యూవింగ్ అకాడమిని ఆదివారం ఎస్సై కర్రి జగదీష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూసే అభ్యర్థులు ఈ శిక్షణ తరగతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ అకాడమిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పోలీస్, పిఈటి, గ్రూప్3, గ్రూప్ 4 వీఆర్వో, సర్వే యర్ తదితర ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. శిక్షణ తీసుకొని ఉద్యోగాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లేశం, లకాడమి డైరక్టర్ గార్ల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌ఐ జగదీష్

కోలాటం మహిళలకు చీరల పంపిణీ

ఎలిగేడు, డిసెంబర్ 31: మండల కేంద్రంలో ఆదివారం కోలాటం ఆడుతున్న నాలుగు గ్రూపులకు ఎంపీపీ లక్ష్మి చీరెలను పంపిణీ చేశారు. ప్రభుత్వం కళలను ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగా చీరల పం పిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నా యకులు దుర్గయ్య, లక్ష్మన్, రాజయ్య, శం కర్, ఎల్లమ్మ, నారాయణ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

'నేడు కార్మికులకు ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాల అందజేత'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గను లు, డిపార్టుమెంట్లపై కార్మికులకు ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలను సోమవారం అందజేయనున్నట్లు శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాం పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలోని 989మంది కార్మికులకు ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్లకు అ ర్హత సాధించారని, వారికి గనులు, డిపార్టుమెంట్లపై అం దజేస్తామని పేర్కొన్నారు. డిపార్టుమెంట్‌లో 47, సీఎస్‌పీలో 12, ఐకే-1ఏలో 81, ఆర్కే-5లో 133, ఆర్కే-6లో 95, ఆర్కే-7లో 126, ఆర్కే-8లో 51, ఆర్కేన్యూటెక్‌లో 206, ఎ స్సార్పీ-1లో 51, ఎస్సార్పీ-3లో 155, ఓసీపీలో 19మందికి ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

సింగరేణికే తలమానికం శ్రీరాంపూర్ భూగర్భ గనులు

● మూడేళ్ళుగా లక్ష్యాలను అధిగమిస్తూ నష్టాల నుంచి లాభాల్లోకి ● 54.8లక్షల టన్నుల లక్ష్యం అధిగమించడానికి చర్యలు

శ్రీరాంపూర్, డిసెంబరు 31: సింగరేణి కాలరీస్‌లో భూగర్భ గనులకు ఇక స్థానం లేదని, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులతోనే సంస్థకు భవిష్యత్తు ఉందని అధికారులు ఉపరితల గనుల వైపు పరుగెడుతూ ప్రారంభిస్తున్న తరుణంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఎనిమిది భూగర్భ గనులు మూడేళ్ళుగా లక్ష్యాలను అధిగమిస్తూ భారీ నష్టాల నుంచి లాభాల వైపు దూసుకెళ్తున్నాయి. ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులకు ధీటుగా ఉత్పత్తి సాధిస్తూ భూగర్భ గని కార్మికులు తన సంస్థ రక్షణలో ముందడుగు వేస్తున్నారు. భూగర్భ గనులతోనే దీర్ఘకాలిక భవిష్యత్తు ఉంటుందని, లాభాలు సాధించవచ్చని, ఉపరితల గనులు పరిమిత కాలంలో మూతపడుతాయని, భవిష్యత్తు ఉండదని నిరూపిస్తున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో 8 భూగర్భ గనులు, ఒక ఓపెన్‌కాస్టు గని ఉండగా, ఏరియాలో 11,850మంది కార్మికులు పని చేస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ గనులు అధికంగా శ్రీరాంపూర్‌లోనే ఉండటం గమనార్హం. ఇక్కడి భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ సంస్థకు భవిష్యత్తు తమదేనని నిరూపిస్తున్నాయి. ఏరియాలోని ఆర్కే-7గనిలో 2014-15సంవత్సరంలో 4లక్షల టన్నులకు గానూ 4.46లక్షల టన్నులు(111.5శాతం)సాధించారు. 2015-16లో 112శాతం, 2016-17లో 103శాతం, ఈ యేడాది డిసెంబర్ నాటికి 100శాతం ఉత్పత్తి సాధించి ఉత్తమ గనిగా ఎంపికైంది. సింగరేణిలోనే మెగా మైన్‌గా రూపుదిద్దుకున్న ఈ గనిలో 1,545 మంది కార్మికులు పని చేస్తుండగా, పది ఎస్‌డీఎల్ యంత్రాలు నడుస్తున్నాయి. ఆర్కే-5 గని వంద శాతం ఉత్పత్తితో 2014-15లో 111శాతం, 2015-16లో 117శాతం, 2016-17లో 185.4శాతం ఉత్పత్తి సాధించి ఈ యేడాది డిసెంబర్ 111.5శాతంతో ముందుంది. ఇంకా మూడు నెలలు ముందుండగానే వార్షిక లక్ష్యాలను సాధించిన గనిగా రికార్డుకు ఎక్కింది. సింగరేణిలోనే అత్యధిక మానవ వనరులు గల ఆర్కే-6గనిలో 1637మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ సంవత్సరం 2017లో 3,15,800టన్నుల ఉత్పత్తికి గానూ ఇంకా మూడు నెలలు ఆర్థిక సంవత్సరం మిగిలి ఉండగానే 3,52,127టన్నుల ఉత్పత్తి(111.5 శాతం) సాధించారు. మూడేళ్ళుగా 2014-15లో 106శాతం, 2015-16లో 163శాతం, 2016-17లో 118శాతం సాధించారు. ఎస్సార్పీ-1గనిలో అత్యధిక గ్రేడియట్ గనిలో కఠినమైన పని స్థలాలు ఉన్నప్పటికీ మూడేళ్ళుగా రికార్డులతో ఉత్పత్తి సాధిస్తుంది. 2014-15లో 105.1శాతం, 2015-16లో 100.5శాతం, 2016-17లో 102శాతం సాధించింది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 130.4శాతంతో ముందంజలో ఉంది. ఈ గనిలో 852మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1,17,644టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించారు. ఐకే-1ఏ గని మూడు సంవత్సరాలుగా వంద శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తుంది. ఈ సంవత్సరం డిసెంబరు నాటికి 104 శాతం ఉత్పత్తి సాధించింది. ఈ గనిలో ఆరు ఎస్‌డీఎల్ యంత్రాలు ఉండగా, 986 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఎస్సార్పీ-3, 3ఏ గని లో 1351మంది కార్మికులు పని చేస్తుండగా ఐదు ఎస్‌డీ ఎల్ యంత్రాలు ఉన్నాయి. ఈ గని 2014-15లో 116.4శాతం, 2015-16లో 101.8శాతం, 2016-17లో 100.2శాతం ఉత్పత్తితో ముందుకు సాగుతోంది. ఈయేడాది డిసెంబరు నాటికి 100.4శాతంతో ముందుంది. ఆర్కేన్యూటెక్ గని 2014-15లో 100.3శాతం, 2015-16లో 78.1శాతం, 2016- 17లో 101.2శాతం, ఈ యేడాది డిసెంబర్ నాటికి 87.9శాతంతో ముందుంది. ఈ గనిలో 1505మంది కార్మికులు పని చేస్తుండగా, 12ఎస్‌డీఎల్ యంత్రాలతో ఉత్పత్తి సాధిస్తున్నారు.



ఎస్సార్పీ-1గని ముఖద్వారం

భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా లేక మూసివేయడానికి యాజమాన్యం నిర్ణయించిన ఆర్కే-8గని సైతం మూడేళ్ళుగా లక్ష్యాలను అధిగమిస్తూ ప్రమాద రహిత ఉత్పత్తితో ముందుకు సాగుతోంది. లక్ష్యాలను అధికమించడంతో మరో పదేళ్ళు జీవితకాలాన్ని పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు. 804మంది కార్మికులతో ఈ గని ఉత్పత్తి సాధిస్తున్నది. 2017డిసెంబర్ నాటికి 18,18,785టన్నులకు 18,61,014టన్నులతో 102శాతం ఉత్పత్తి సాధించింది. ఈ యేడాది వరకు శ్రీరాంపూర్ ఏరియాలో 1044మంది కార్మికులకు ఎస్‌ఎల్‌పీ పదోన్నతులు కల్పించారు.



ఆర్కే-5గని ముఖద్వారం

భూగర్భ గనులతోనే సింగరేణికి భవిష్యత్తు..

● శ్రీరాంపూర్ జీఎం సుభాని

యాంత్రీకరణతో ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులతోనే సంస్థ ముందుకు సాగుతుందని అధికారులు నిర్ణయించిన తరుణంలో శ్రీరాంపూర్ ఏరియా కార్మికులు భూగర్భ గనుల్లోనూ లక్ష్యాలు అధికమిస్తూ సంస్థకు భవిష్యత్తు తమ గనులే అంటూ నిరూపించారు. సమష్టి కృషి, సంస్థ పట్ల అంకితభావం, ఉద్యోగ భద్రత ముడిపడి ఉంది.

2018లోనైనా 'కారుణ్యం' కనికరించేనా.?

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

2017 అక్టోబర్ నుంచి అమలవుతాయనుకున్న మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా కారుణ్య నియామకాలు ఇప్పటికీ అమలు కాలేదు. దీనికి తోడు మారుపేర్లతో ఉన్న కార్మికుల పేర్లను మార్చే ప్రక్రియ, ఇళ్లకు ఏసీ కనెక్షన్‌లు, సొంత ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 10 లక్షల వడ్డీ లేని రుణం, లాంటివి ఏవీ అమలు కాలేదు. ఒక ఏసీ అమర్చుకోవడానికి మాత్రం సర్క్యులర్ జారీ అయింది. దీంతో 2018లోనైనా కారుణ్య నియామకాలు జరుగుతాయని, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీపై కార్మికుల పిల్లలు ఆశలు పెట్టుకున్నారు. కారుణ్య నియామకాలు ప్రారంభమై ఉంటే నూతన సంవత్సరం బాగుండేదని కార్మికులు పేర్కొంటున్నారు. బొగ్గు గని కార్మికుల పిల్లలు ప్రధానంగా కారుణ్య ఉద్యోగాల కోసం ఆశతో ఉన్నారు.

● 2017లో జరిగిన ప్రయోజనాలపై సంతోషం..

పదో బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందం పూర్తయి కొత్త జీతం పొందుతుండడం, అలాగే లాభాలలో వాటా బోనస్‌ను సీఎం కేసీఆర్ 25 శాతానికి పెంచడం, పండగ అడ్వాన్స్‌ను పెంచి ఇవ్వడం, కొత్తగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి నాడు జీతంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించారు. అలాగే సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌కు ఆప్షనల్ పేయిడ్ హాలిడేలను ప్రకటించడం, కొత్తగా 12 బొగ్గు బావులను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నారు. హరిత హారం పేరిట కోటి మొక్కలను నాటి వాటిని పరిరక్షించే పనిని చిత్తశుద్ధితో చేయడం, కార్మికులకు ప్రమోషన్‌లు, ఇతర ఉద్యోగులకు ప్రమోషన్‌లు, అధికారులకు ప్రమోషన్‌లు కల్పించడం, కొత్తగా మందమర్రి ఓపెన్‌కాస్టు గనిని ప్రారంభించడం, సింగరేణి యాజమాన్యం ద్యోగమేళాలు ఏర్పాటు చేసి వివిధ ప్రైవేట్ సంస్థలలో 8 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించింది. అంతేకాకుండా 12 వేల మందికి స్వయం ఉపాధిశిక్షణ ఇప్పించడం, క్యాంటీన్‌లను 24 గంటలు ఉంచడానికి అంగీకరించడం, అందులో కార్మికుల కోరిక మేరకు మెనూను ఏర్పాటు చేయడం లాంటి వాటి వల్ల కార్మికులకు ప్రయోజనం చేకూరింది. దీని వల్ల కొంత సంతోషంగా కూడా ఉన్నారు. కొన్ని కోర్సులకు సంబంధించి కార్మికుల పిల్లలకు మొత్తం ఫీజును సింగరేణి చెల్లించడానికి నిర్ణయం తీసుకోవడంతో పాటు కార్మికుడి తల్లితండ్రులకు కార్పొరేట్ వైద్యానికి అయ్యే ఖర్చును భరించడం లాంటి వాటి వల్ల కార్మికులు సంతోషంగా ఉన్నారు.

సెలవుల వినియోగంపై ఉత్తర్వులు జారీ

శ్రీరాంపూర్, డిసెంబర్ 31: సింగరేణి కాలరీస్‌లో కార్మికులకు సెలవులు నిల్వ చేసుకోవడం, జాతీయ పండుగ సెలవులను వినియోగించడంపై యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అన్ని ఏరియాల జీఎంలకు ఉత్తర్వులు అందాయి. వార్షిక సెలవులు 1952నాటి గనుల చట్టం ప్రకారం కొనసాగుతాయని యాజమాన్యం పేర్కొంది. 150 అర్జిత సెలవులు నిల్వ చేసుకోవడం, ప్రతి సంవత్సరం ఉద్యోగులు 15 ఆర్థిక సెలవులను నగదుగా మార్చుకోవడం కోసం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పదవీ విరమణ, వీఆర్‌ఎస్, చనిపోయిన కార్మికులకు 150కి మించకుండా ఉన్న ఆర్జిత సెలవులను నగదుగా చెల్లిస్తారు. ఏడాదికి 15చొప్పున ఇచ్చే సిక్ లీవులను అమలు చేస్తారు. వీటిని 120రోజుల వరకు నిల్వ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రతియేటా 11చొప్పున క్యాజువల్ లీవులు ఇస్తారు. ఒకసారికి వరుసగా నాలుగు రోజుల వరకు క్యాజువల్ లీవులు మంజూరు చేసే పద్దతిని కొనసాగిస్తారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న వేతనంతో కూడిన సెలవు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల్లో ఆప్షన్ పద్దతిన వేతనంతో కూడిన సెలవు అమలు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

'కార్మికుల సంక్షేమమే ధ్యేయం'

తాండూర్, డిసెంబర్ 31: కార్మికులు, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి యాజమాన్యం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని బీపీఏ ఓసీ-2 ఎక్స్‌టెన్షన్ మేనేజర్ ఎల్.రమేశ్ అన్నారు. ఆదివారం బీపీఏ ఓసి-2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు వద్ద సింగరేణి యాజమాన్యం రూపొందించిన వార్షిక క్యాలెండర్-2018ను కార్మికులకు ఉద్యోగులకు పంపిణీ చేశారు. అనంతరం ఎలక్ట్రీషియన్ టి.జ్ఞానదేవస్వామి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రక్షణ అధికారి జనార్దన్, డిప్యూటీ మేనేజర్ కట్ల శ్రీనివాస్, సంక్షేమాధికారి శ్రీరాముల శ్రీకాంత్, టిబిజికెఎస్ నాయకుడు కొండు సత్తయ్య పాల్గొన్నారు.

విధాన నిర్ణయాలు తీసుకోవడంలో యాజమాన్యం విఫలం

గోదావరిఖని, డిసెంబరు 31 : సింగరేణి యాజమాన్యం విధాన పర నిర్ణయం తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గ ట్టయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి, పెంచేందుకు భూగర్భ గనులు, ఓసీపీలు ప్రారంభించడంలో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు.

అనంతరం అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, కార్మికలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇరుగు.. పొరుగు..

ఓపెన్X కాస్ట్ వైపు అడుగులు..

గణపురం, డిసెంబర్ 31: కాకతీయ లాంగ్‌వాల్ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం ఓపెనX కాస్టు గనుల వైపు అడుగులు వేస్తోంది. ఇప్పటికే భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో అతి పెద్ద గనిగా కేఎల్‌పీ అవతరించింది. ప్రస్తుతం పరుశురాంపల్లి, బీటీ రోడ్డు నుంచి మాధవరావుపల్లి సమీపంలో ఉన్న కేఎల్‌పీ 7వ గని వరకు రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కేఎల్‌పీ భూగర్భ గనులను కొంతకాలం పాటు కొనసాగించి. అనంతరం ఓపెనX కాస్ట్ గనులను కొనసాగించాలనే ఉద్దేశంతో రాళ్ళ వాగు వద్ద సింగరేణి యాజమాన్యం తాత్కాలిక వంతెనను నిర్మిస్తుంది. రోడ్డు పనులు పూర్తై వాహనాల రాకపోకలు పెరిగే క్రమంలో భారీ వంతెన నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మాధవరావుపల్లి తరలింపు కూడా వేగవంతమైంది. రోడ్డు నిర్మాణం, గ్రామ తరలింపు ప్రక్రియ పూర్తయితే 2018 డిసెంబర్ నాటికి కేఎల్‌పీ ఓపెనX కాస్ట్ గనులకు శ్రీకారం చుట్టేందుకు యాజమాన్యం సిద్ధం అవుతోంది.

కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలు, సంక్షేమం

● సీఎండీ ఎన్ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల డిసెంబరు 31 : కొత్త సంవత్సరం 2018లో మరిన్ని విజయాలను సింగరేణి సంస్థ సాధించనుందని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నామని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో సింగరేణి ప్రగతి పథంలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులకు, వారికి వెన్నుదన్నుగా నిలిచి సహకరిస్తున్న వారి కుటుంబీకులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సంవత్సరంలో సింగరేణియులందరూ సంక్షేమ ఫలాలు అందుకొంటూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అభిలాషించారు. సింగరేణి సంస్థ గడిచిన మూడేళ్లలో సగటున 7 శాతం వృద్ధి రేటుతో పురోగమిస్తున్నదని, ఇదే విధంగా సంక్షేమంలో కూడా మునుపెన్నడూ లేని విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న ఐదేళ్ల కాలంలో సింగరేణి 850 లక్షల టన్నుల లక్ష్యాన్ని చేరుకోనుందని తెలిపారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్‌ఎఫ్ సాధిస్తూ డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలోనే నాలుగో స్థానం సాధించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా విశేష కృషి చేస్తున్న సింగరేణి కార్మికులు, అధికారులు సిబ్బందికి సీఎండీ అభినందనలు తెలియజేశారు. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తి ద్వారా బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతీ సింగరేణియుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాగా పనిచేయడం ద్వారానే మూడేళ్ల కాలంలో అత్యధిక లాభాలు అర్జించామని, ఇదే ఒరవడి కొనసాగిస్తు మార్చి నాటికి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, తద్వారా మంచి సంక్షేమ ఫలాలు అందుకోవాలని ఆయన సింగరేణియులకు విజ్ఞప్తి చేశారు.


సీఎండీ ఎన్ శ్రీధర్

అయుతం.. పరిసమాప్తం



యాగశాలను పర్యవేక్షిస్తున్న మాధవానంద సరస్వతి

- దిగ్విజయంగా ముగిసిన యాగాలు
- చివరి రోజు భారీగా తరలివచ్చిన జనం
- కరీంనగర్ ఎంపీ వినోద్, మాజీ ఎంపీ పొన్నం తదితరుల హాజరు



యాగశాలలో ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): శ్రీ అయుత చండీ మహాయాగం దిగ్విజయంగా ముగిసింది. చివరి రోజు కావడంతో ఆదివారం శ్రీ అయుత చండీ మహాయాగశాలను సందర్శనకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సిరిసిల్ల శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరిసిల్ల మానేరు తీరంలో ఐదు రోజులపాటు శ్రీ అయుత చండీ మహాయాగం, రుద్రహోమాలు నిర్వహించారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన మహా చండీయాగాలకు దాదాపు 60వేల మంది హాజరయ్యారు. చివరిరోజు 20 వేల మంది రావడంతో మానేరు వాగు జనంతో కిటకిటలాడింది. ప్రజాప్రతినిధులు కూడా ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారు. యాగాలను గురుమా దానన్ద పీఠాధీశులు మాధవనాంద సరస్వతి పర్యవేక్షించారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌లతో పాటు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ధర్మపురి ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డిలు యాగశాలకు వచ్చారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరా స్వామి దేవస్థానం ఈవో దూస రాజేశ్వర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణలు చండీ మాతకు పట్టువస్త్రాలను సమర్పించుకున్నారు.

లోక కల్యాణార్థం తలపెట్టిన అయుతం, భక్త జన సందోహాల మధ్య ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముగిసిపోవడంపై నిర్వహకులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం 5 వేల నుంచి 10వేల మంది వరకు అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ చేశారు. వచ్చిన ప్రతి వ్యక్తికి పాలు కూడా సరఫరా చేశారు. తమ అంచనాలకు మించి జన సందోహాల మధ్య అయుత చండీయాగానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాచవిద్యాసాగర్ గురుస్వామి, చీఫ్ కో ఆర్డినేటర్ చీటి నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, సెస్ మాజీ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జిందం చక్రపాణి, మాజీ చైర్మన్ గడ్డం నర్సయ్య, సాయిబాబా దేవ

ఐపార్డ్ శిక్షణకు సర్పంచ్ ఎంపిక



సర్పంచ్ అటికం శంకర్‌గౌడ్

కాల్వశ్రీరాంపూర్, డిసెంబరు 31: మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన సర్పంచ్ అటికం శంకర్‌గౌడ్ హైదరాబాద్‌లోని ఐపార్ట్‌లోని శిక్షణకు ఎంపికైనాడు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకు సర్పంచ్ అటికం శంకర్‌గౌడ్‌ను ఎంపిక చేశారు. ఈ శిక్షణకు జిల్లాలో ఇద్దరు సర్పంచ్‌లు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ మండలం నీరుకుల్లకు చెందిన రాజమల్లయ్యతోపాటు పందిల్ల గ్రామసర్పంచ్ శంకర్‌గౌడ్ ఎంపికయ్యాడు. వ్యక్తిగత మరుగుదొడ్లు, హరితహారం తదితర కార్యక్రమాల్లో ముందుండగా ఇటీవల ఐపార్డ్ సర్పంచ్‌లను సన్మానించింది. అదేవిధంగా డిల్లీలో జరిగిన ప్రధానమంత్రి మోడీ సమావేశానికి ప్రభుత్వం ఎంపిక చేసింది. రెండవసారి ఐపార్డ్ శిక్షణకు ఎంపికైన సర్పంచ్‌ను ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, జడ్పీటీసీ లంక సదయ్యతోపాటు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జక్కె రవీందర్ గౌడ్‌తోపాటు పలువురు అభినందించారు.

నూతన సంవత్సరంలో రైతులకు మంచిరోజులు

- ప్రాజెక్టులు పూర్తి.. సాగు, తాగునీటి లభ్యత
- సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్
- ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఈద శంకర్‌రెడ్డి

సుల్తానాబాద్, డిసెంబరు 31: 2018లో రైతులకు మంచి రోజులు రాబోతున్నాయని వ్యవసాయ రంగం గణనీయమైన అభివృద్ధిని సాధించబోతుందని, ప్రభుత్వపరంగా చేయూత లభిస్తుందని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు, కులవృత్తుల సం క్షేమం, అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో నిలువబోతుందన్నారు. అలాగే భారత దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రైతులకు పెట్టుబడులకు ప్రభుత్వ ఖర్చులు సమకూరుస్తుందన్నారు. నిరుద్యో యువతకు, కులవృత్తుల వారికి మరిన్ని పథకాలను సీఎం ప్రకటించబోతున్నారని అన్నారు. 2018లో రాష్ట్రంలోని 18 ప్రాజెక్టులు పురోగతిలోకి వస్తాయని, కాళేశ్వరం పూర్తవుతుందని, దాంతో కరీంనగర్‌తోపాటు అనేక జిల్లాల్లో వ్యవసాయ రంగానికి మహర్ధశ చేకూరుతుందని, సాగు విస్తీర్ణం పెరుగుతుందని, ప్రాజెక్టుల పూర్తితో సీఎం ఎన్నికల మెనిఫోస్టోలో పేర్కొన్న విధంగా కోటి ఎకరాలకు సాగునీరందించే ప్రక్రియ ఏడాదిలోనే ప్రారంభమవుతుందన్నారు. ఈ కొత్త సంవత్సరం ఆరంభంలోనే రైతాంగానికి వ్యవసాయం కోసం 24 నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయబోతుందన్నారు. విద్య, వైద్యరంగాలను మరింత అభివృద్ధి, పటిష్ఠం చేసి పేదలకు ఉన్నత విద్యలు, మెరుగైన కార్పోరేట్‌స్థాయి వైద్యాన్ని అందించబోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం సత్యనారాయణగౌడ్, కాంపెల్లి నారాయణ, పడాల సతీష్‌గౌడ్, రాజోజుల శివ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆకాశవాణిలో కథోత్సవం

సిరిసిల్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఆకాశవాణిలో జనవరి 1 నుంచి 12వ తేది వరకు కథోత్సవం సమహారాన్ని ప్రతిరోజు ఉదయం ప్రసారం చేయనుం ది. ఉమ్మడి రాష్ట్రాల్లోని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారంచేసే కథోత్సవంలో సిరిసిల్లకు చెందిన ప్రముఖ రచయిత పెద్దింటి అశోక్‌కుమార్ కథ సోమవారం కొత్త బర్రె పేరుతో ప్రసారం కానుంది. ఈ కథలో తల్లి గుర్తుగా లచ్చి అని పిలుచుకునే బర్రెను వదులుకోని సోసైటీ రుణంతో కొత్త బర్రెను కొనమనే ఒత్తిడిని తట్టుకునేందుకు లింబాద్రి చేసిన చిత్ర విచిత్రాలను కథలో వినవచ్చు.



పెద్దింటి అశోక్‌కుమార్

పెద్దింటి నాటకానికి బహుమతి

సంస్కృతి, సంగీత, సాహిత్య నృత్య నాటక సంస్థ గుంటూరు వారు ఉమ్మడి రాష్ట్రాల నాటక పోటీల్లో సిరిసిల్లకు చెందిన పెద్దింటి అశోక్‌కుమార్ రాసిన తెగరం నాటకానికి తృతీయ బహుమతి లభించింది. ఈ నాటకాన్ని జనవరి 3న గుంటూరులో ప్రదర్శించనున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం


2.horse


3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ





పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్


1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్





న్యూ ఇయర్ హంగామా..


జెండా చౌరస్తాలో కుంకుమ అమ్మకాలు


కమాన్ వద్ద కేక్‌లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

పెద్దపల్లి కల్చరల్, డిసెంబరు 31: జిల్లాలో న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. 2017కు వీడ్కోలు చెపుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గడిచిన ఏడాదిలో మంచి, చెడులను స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోనూ అంతా మంచే జరగాలని, అందరు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని, రామగుండం, మంథని, సుల్తానాబాద్, ధర్మారం తదితర మండలాల్లో వేడుకలను ఘనంగా జరి పారు. నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు ఆదివారం ఉదయం నుంచే అందరు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్లు, ఫిష్ దుకాణాలు కొనుగోలు దారు లతో బిజీగా మారాయి.

మద్యం షాపులు సందడిగా మారాయి. స్వీట్ హౌస్‌లు కూడా స్వీట్ల అమ్మకాలతో కిటకిటలాడాయి. వివిధ ఆఫర్లతో ప్రధాన కూడళ్లు, బేకరీలల్లో కేకులను అమ్మారు. ముగ్గులు వేసేందుకు రంగుల అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. ఇళ్లల్లో రాత్రి 12 దాటిన తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ కేక్‌లు కట్ చేశారు. మహిళలు ఇళ్ల ముందు న్యూ ఇయర్ ముగ్గులను రాత్రి వేళలోనే వేయడం ఆరంభించారు. ఎప్పటిలాగానే జిల్లా ప్రజలు గతించిన సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలికి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ వేడుకలకు నాలుగు రోజుల ముందు నుంచే పోలీసు అధికారులు తాగి రోడ్ల మీదకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఆ మేరకు రాత్రి 8 గంటల నుంచే పోలీసులు రోడ్ల వెంబడి పహారా కాశారు. రాత్రి 10 తర్వాత డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు.





గోదావరిఖనిలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు


పెద్దపల్లి పాత కోర్టు వద్ద కేక్ కట్ చేస్తున్న మహిళలు


న్యూ ఇయర్ సంబరాల్లో చిన్నారుల నృత్యాలు

ఫుల్ జోష్

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి యువత స్వాగతం పలికారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జోష్ పెరిగింది. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి దాటిపోయేవరకు పండుగ జరుపుకున్నారు. రాత్రుళ్లు ఎక్కడ చూసినా కూల్‌డ్రింక్, కేక్‌లు కొనుగోళ్లతో బేకరీలు కిటకిటలాడాయి. మద్యం దుకాణాలు కళకళలాడాయి. మద్యం దుకాణాలకు అర్ధరాత్రి వరకు సమయాన్ని పొడగించడంతో యువత సంబరాలు చేసుకున్నారు.. నూతన సంవత్సరం సందర్భంగా మటన్ , చికెన్ కొనుగోళ్లు పెరిగాయి. ధరలను సైతం పెంచి అమ్మకాలు జరిపారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వద్ద ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేసి వెరైటీ, చికెన్ , మటన్ పదార్థాలను అమ్మారు. యువత డీజే సౌండ్ల మధ్య కాలనీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకొని జల్సాగా నృత్యాలు చేస్తూ గడిపారు. ఒకవైపు చలి బాగానే ఉన్నా కొత్త సంవత్సరం జోష్‌లో మర్చిపోయారు.

-ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

» కోటి ఆశలతో 2018కి స్వాగతం » కిటకిటలాడిన మద్యం షాపులు... బేకరీలు
» చలి గిలిగింతల్లో ఊరురా యువత సందడి » యువత కేరింత.... పోలీసుల తనిఖీలు
» కొత్త సంకల్పాలతో యువత ముందడుగు



2017కు ఘనంగా వీడ్కోలు పలుకుతున్న సిరిసిల్ల యువకులు



స్పెషల్ వంటకాలకు భలే గిరాకీ

కేక్ కట్‌చేస్తున్న యువకులు



● **తెల్లవార్లు పోలీసుల పెట్రోలింగ్**

నూతన సంవత్సర వేడుకల్లో యువత ఫుల్ జోష్‌గా ఉండగా పోలీసులు సోమవారం తెల్లవారుజామువరకు పెట్రోలింగ్ నిర్వహించారు డ్రంకెన్ డ్రైవ్ ట్రిబుల్ రైడింగ్ చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా విడిపోయి తనిఖీలు చేపట్టి, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీలు పర్యవేక్షించారు.

● **మధురమైన ప్రతి క్షణం.. జీవన గీతంలా..**

కొత్త సంవత్సరం వచ్చేసింది. ప్రతి రోజు సూర్యోదయ కాంతులు వెలుగుతూనే ఉంటాయి. కరిగిపోయిన జ్ఞాపకాల నుంచి జీవితం ఆనందమయం కావాలంటే కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగుదాం. కొత్త సంవత్సరం కొత్తగా ఉండడానికి ప్రయత్నం చేయాలి. ఎన్నో రోజులుగా మనసులో దాచుకున్న కోరికలను కూడా తీర్చుకోవాలి. ఇష్టమైన వారికి ఫోన్ చేసి మాట్లాడాలి. గతంలో దూరమైన మిత్రులను కూడా దగ్గర చేసుకునే ప్రయత్నం చేయాలి. ఉదయమే మనం చిరునవ్వుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతే చిరునవ్వులతో గడవడమే కాకుండా ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. మనలోని బలహీనతలను గుర్తించి వాటిని తొలగించుకోవడానికి నిశ్చయించుకోవాలి. మనం ఏ లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నామో దానిని నోట్ చేసుకొని ముందుకు సాగాలి. ఆరోగ్యకరమైన ఆధ్యాత్మికం, సంగీతం, నవ్వు, సుఖంగా నిద్రపోవడం నేర్చుకోవాలి. మంచి సంగీతాన్ని ప్రేమించాలి. జీవితంలో హాస్యాన్ని వెతుక్కోవాలి. ఈ నూతన సంవత్సరం రోజున ఈ లక్ష్యాలను సాధిద్దాం.

ఇప్పుడంతా స్మార్ట్ గ్రీటింగ్స్...

» తగ్గిన గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు
» గతంలో వివిధ రోజులకు ప్రత్యేక గ్రీటింగ్ కార్డులు
» అభినందనలన్నీ సోషల్ మీడియానే వేదిక



కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు మార్కెట్‌లో గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు జోరుగా సాగుతుండేవి. ప్రత్యేకంగా చేసిన బొమ్మలతో, అభిమాన సినీ హీరోహీరోయిన్‌ల బొమ్మలు, పువ్వులతో తయారు చేసిన గ్రీటింగ్ కార్డులు ఎంతో అందంగా కనిపించేవి. గ్రీటింగ్ కార్డులపై కవితలు, ఎవరికి తోచినవి వారు రాసి తమ స్నేహితులకు, కావాల్సిన వారికి, ఇష్టమైన వారికి అందజేసి తమ ప్రేమను, స్నేహాన్ని తెలియజేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఈ గ్రీటింగ్ కార్డుల స్థానంలో స్మార్ట్ గ్రీటింగ్స్ వచ్చి చేరాయి. ఇప్పుడంతా సోషల్ మీడియా వేదికగానే గ్రీటింగ్ తెలియజేసుకుంటున్నారు.

-జగిత్యాల అర్బన్

సోషల్‌మీడియానే వేదిక

స్మార్ట్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక ఇక గ్రీటింగ్ కార్డులు కొనడం చాలా వరకు తగ్గిపోయింది. అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఉన్నచోట నుంచే ఎంతమందికైనా క్షణాల్లో శుభాకాంక్షలు పంపించవచ్చు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, వీచాట్, టంబ్లర్, గూగుల్, స్కైపీ, లైన్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వైబర్, రెడ్డిట్, ఫ్లిక్కర్, లింక్‌డ్ఇన్ వంటి సోషల్ మీడియా యాప్‌ల ద్వారా మనకు కావాల్సిన వారి నెంబర్ ఉంటే చాలు క్షణాల్లో శుభకాంక్షలు పంపవచ్చు. ఇక కొత్త సంవత్సర వేడుకలు, పుట్టిన రోజు, పెళ్లి రోజుల వంటి సమయాల్లో ప్రత్యేంకగా శుభాకాంక్షలను టైమ్ సెట్ చేసిపెడితే చాలు ఎక్కడ ఏ పనిలో ఉన్నా సరే మనం పంపాల్సిన సమయానికి నేరుగా మేసేజ్ చేరిపోతుంది. స్మార్ట్ సంస్కృతి కేవలం శుభాకాంక్షలు చెప్పడం వరకే సరిపోతుందనే విమర్శ ఉంది.

గ్రీటింగ్ కార్డు మధుర జ్ఞాపకం

ఇష్టమైన వారు ఇచ్చిన గ్రీటింగ్ కార్డు ఎన్నో రోజులు దాచుకుని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకునేవారు. ఇచ్చిన వారిని, వారి ప్రేమను గుర్తు చేసుకుంటూ ఉండేవారు. దూర ప్రాంతాలలో ఉంటే పోస్ట్ ద్వారా పంపించే వారు. అది వారి మధ్య ఉన్న బంధాన్ని మరింత ధృఢంగా చేసేది.

ప్రపంచీకరణ నేపధ్యంలో సామాన్యులకు సైతం ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రింటెడ్ గ్రీటింగ్స్‌పై మోజు తగ్గిందని చెప్పవచ్చు. సెల్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వినియోగం కారణంగా చిన్నపెద్ద తేడా లేకుండా అంతా అప్‌డేట్ అయ్యారు. గ్రీటింగ్ కార్డులను కొనేవారు రోజురోజుకు తగ్గిపోవడంతో విక్రయించే వారు కూడా చాలా వరకు తగ్గిపోయాయి.

గ్రీటింగ్ కార్డుల విక్రయాలు లేవు

రాజు, గిఫ్ట్ కార్నర్ యాజమాని, జగిత్యాల.



గతంలో ఏడాది పొడువునా ఏదో ఒక ప్రత్యేక రోజు కోసం గ్రీటింగ్ కార్డులు కొనేవారు. సెల్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వంటివి సామాన్యులకు సైతం అందుబాటులోకి రావడం వల్ల గ్రీటింగ్ కార్డుల కొనుగోళ్లు పూర్తిగా తగ్గిపోయాయి.

సోషల్ మీడియా ద్వారానే

కొత్త పెల్లి తిరుపతి, రాయికల్.



స్నేహితుల పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, కావాల్సిన వారికి పండగల శుభాకాంక్షల వంటి వాటి కోసం వాట్సప్, ఫేస్‌బుక్ వంటి వాటి ద్వారానే ప్రస్తుతం శుభాకాంక్షలు పంపిస్తుంటాం.



చాక్‌పీస్‌లతో..

న్యూఇయర్ శుభాకాంక్షలు



ఓదెల, డిసెంబర్ 31 : మండలంలోని మడక గ్రామానికి చెందిన ఆడెపు రజనీకాంత్ తన ప్రతిభతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ న్యూఇయర్‌ను చాక్‌పీసులతో తయారు చేశాడు. చాక్‌పీస్‌లతో 0.9 సెంటీమీటర్ల ఎత్తు ఉన్న హ్యాపీ న్యూఇయర్ అని 11 గంటల పాటు శ్రమించి చెక్కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపాడు.

ఆడెపు రజనీకాంత్



